మీ ఊరిలో రేడియో వున్నాదా?
లేనియెడల
బ్యాటరీమీద పనిచేయు
రేడియో
అమర్చుకోండి.
విక్టరీ స్టోర్సు,
మెయిన్ బజారు, గుంటూరు.
అన్యోన్య రేడియోలు సప్లయిదారు మాత్రమే.

ఆంధ్రపత్రిక.

మద్రాసు రేసులు
1946-47
డిశంబరు విహాటింగు
21-12-46 శనివారము
24-12-46 మంగళవారము
"కర్లాంపూడి కప్"

316575

The Andhra Patrika, Madras. } Regd No 1118 Vol. 33 TUESDAY 17th December 1946 No. 298 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

"పరిషత్తు ఏది తయారుచేస్తే అదే స్వతంత్రభారత రాజ్యాంగం"

ఒకటి రెండువారాలలో ప్రజాపరిషత్తు ఫెడరల్‌కోర్టు సలహా నడగవచ్చు

సర్ అల్లాడి, జయకర్, ముషి, శరత్‌బోసుల నియామతం?

న్యూఢిల్లీ, డిసెంబరు 15: ఇక ఒకటి రెండువారాలలో రాష్ట్రీకరణసమస్యపై రాజ్యాంగపరిషత్తు ఫెడరల్‌కోర్టు అభిప్రాయాన్ని అడుగుతుందని తెలుస్తున్నది. సుప్రసిద్ధ న్యాయశాస్త్రవిశారదులైన సర్ అల్లాడి కృష్ణస్వామి, డా॥ జయకర్, కె. ఎం. మున్షీ, శరత్‌చంద్రబోస్ గారలు కాంగ్రెస్‌పక్షాన ఈ సమస్యను ఫెడరల్‌కోర్టు యెదుట పెకతారని కూడా తెలియవస్తున్నది.

రాష్ట్రీకరణను గురించి భారత రాజ్యాంగపరిషత్తు సమావేశంలో ఒక ప్రతిపాదన జరగవచ్చు. ఆ ప్రతిపాదనను పురస్కరించుకొని పరిషత్తు అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాదు గారు డిసెంబరు 6,వ తేదీన బ్రిటిషుప్రభుత్వం చేసిన ప్రకటనాంశాలనుకూడా పొందుపరుస్తూ తమ అభిప్రాయాన్ని చెప్పవలసిందని ఫెడరల్ కోర్టును కోరతాడు.

మే 16-వ తేదీ అమాత్య ప్రకటనలో దీనికి సంబంధించివున్న అంశాన్ని తిరిగి పొందుపరచవలసిన అగత్యమేమీ లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రకటనలోని 19-వ పేరాలోవున్న విషయం ఏమిటంటే, "సభ్యులు ప్రతిపాదించే తీర్మానంలో ఏదైనా ప్రధాన మతరమస్యగా తనకు తోచినట్లయితే, ప్రజాపరిషత్తు అధ్యక్షుడు ప్రధానమైన ఉభయపక్షాలలో అధికసంఖ్యాకుల కోరికపై తన నిర్ణయాన్ని చెప్పకపూర్వం ఫెడరల్ కోర్టుతో సలహా పడుతాడు. ఫెడరల్‌కోర్టు అభిప్రాయాన్ని తీసుకోవలసిన రాష్ట్రీకరణ సమస్యకు, యీ పేరాలోని అంశానికి సంబంధంలేదని అంటున్నారు.

స్వరాజ్య భవనం వార్షికోత్సవం

భారతరిపబ్లిక్ వర్ధిల్లాలని ఆశీస్సులు

లండన్, డిసెంబరు 16: దాదాపు నూటయాభైమంది భారతీయులు, వారి ఆంగ్లమిత్రులు అశోకమంది స్వరాజ్యభవనం వార్షికవుత్సవంలో పాల్గొన్నారు. లండన్‌లోని ఐర్లాండ్ ప్రభుత్వ హైకమీషనరు డ్యులాంట్ గౌరవఅతిథిగా వార్షిక విందుకు హాజరైనారు. డాక్టర్ గంగూలీ గారి అధ్యక్షతన సభ జరిగింది.

గంగూలీగారు "భారత రిపబ్లిక్ వర్ధిల్లుగాక" అని విందు నుపక్రమించి భారతదేశంలో ప్రస్తుతం జరుగుతూఉన్న సంఘటనల వివరిస్తూ ఇలా చెప్పారు: "1906 వ సంవత్సరంలో ఐర్లాండ్ ఏస్థితిలో ఉందో ఈనాడు భారతదేశం ఆదేస్థితిలో ఉంది. నేడు భారతదేశంలో చాలా ప్రధానమైన సంఘటనలు జరుగుతూఉన్నవి. భారతప్రజకు ఐర్లాండ్‌తో ఒకవిధమైన తాత్విక సంబంధం ఉంది. రాజకీయసంబంధమూ ఉంది. మాక్స్‌విన్నీని గురించి ఆలోచించినప్పుడు నాకు మాజతీన్‌దాస్ జ్ఞాపకానికి వస్తాడు.

ఐర్లాండ్‌లో అల్‌స్టర్ ఉన్నట్లుమాత్రం మాకు పాకిస్తాన్ ఉండివలసికొంటాను. మా దేశీయులందరితరపున నేను డిలెలాకు కృతజ్ఞత తెలుపుకున్నాను.

"సంగర్షణ్ రుద్యభరమాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఆయన చేసినసేవను భారతదేశం ఎన్నడూ మరచిపోదు. అధికారాన్ని భారతీయులపరం చేయడం గురించి పెద్దపెద్ద కబుర్లు వింటున్నాం. కాని పోరాటం అనేది లేకుండా అలాంటి దెన్నడూ సాధ్యంగాదు. భారతీయులందరూ ఏకంకావాలి. దేశంలో సంఘటిత ఏర్పడాలి. మనం పోరాటం సాగింపక తప్పదు. మన లక్ష్యం, మన గమ్యస్థానం నిర్దుష్టమే. భారత సోషలిస్టు రిపబ్లిక్ స్థాపన కావాలి."

ఐర్లాండు హైకమీషనరు మాట్లాడుతూ భారతదేశ నిజస్థితి తెలుసుకోవడానికి తనకు సహాయపడిన అనేకమంది భారత మిత్రులకు తన కృతజ్ఞతను వెల్లడించారు. "నాకు ఇంతమంది భారతీయులు మిత్రులైనారని చూచి నేను గర్వపడుతున్నాను స్వర్గీయ బిపిన్‌చంద్రపాల్ నాకు ఆప్తమిత్రుడు. అతి కష్టంగా ఉన్న ప్రస్తుత పరిస్థితులలో నేనేమీ చెప్పదలచలేదు. ముఖ్యంగా భారతదేశం గురించి భారతీయులు కొందరు ఐర్లాండు వ్యవహారాలలో ఆసక్తులై ఉన్నారని తెలుసుకొని ఆనందిస్తున్నాను. ఒక్క విషయం మాత్రం చెప్పదలచాను. భారతదేశమూ, ఐర్లాండూ త్వరలోనే తమ లక్ష్యమును సాధించగలవనే మేమందరం ఆశిస్తున్నాం."

ఫెన్నర్ బ్రాక్వే ఇలా ప్రసంగించాడు: "29 సంవత్సరాల క్రితం నేనున్నూ డివెలరాయున్నూ ఒకే జెయిల్లో ఉన్నాం. ఆ రోజుల్ని ఎన్నటికి మరచిపోలేను.

"స్వరాజ్ భవనం ఇంతవరకూ గుర్తింపబడకపోవడం చాలా విచారకరంగా ఉంది. కాంగ్రెసు విధానాన్ని నిలకడగా బలపరస్తూ ఉన్న ప్రముఖసంస్థ ఇది. ఇది బ్రిటిషు సహాయంపై ఎన్నడూ ఆధారపడియుండలేదు. ఈ గొప్పసంస్థను పోషించవలసిందని, బలపరచవలసిందనీ కాంగ్రెసు నాయకులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను."

మాల్టా ఆగమనం

జిన్నాగారు ఆదివారం సాయంకాలం మాల్టా వచ్చారు. మాల్టాగవర్నరు అతిథులుగా ఉంటున్నారు. సోమవారం ఉదయం కైరోకు బయలుదేరుతారు. అక్కడ మూడురోజులుండి, అక్కడ్నుంచి ఇండియాకు బయలుదేరుతారు.

బ్రిటిష్‌వారు ఒప్పుకున్నా, ఒప్పుకొనకపోయినా దీనికి తిరుగులేదని నెహ్రూ స్పష్టీకరణ

"బ్రిటిషుప్రభుత్వాన్ని ప్రాధేయపడడం ఎన్నటికీ సంభవించదు"

కాశీ, డిసెంబరు 15: "ప్రస్తుతం సమావేశమవుతున్న మన ప్రజాపరిషత్తు ఏరాజ్యాంగాన్ని తయారుచేస్తే, అదే స్వతంత్రభారతదేశానికి రాజ్యాంగం అవుతుంది. బ్రిటిష్ ప్రభుత్వం ఒప్పుకున్నా, ఒప్పుకొనకపోయినా ఇది జరిగి తీరుతుంది," అని కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ నెహ్రూ ఇక్కడ 'టౌన్‌హాల్'లో నేడు జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ స్పష్టీకరించాడు. 'భారతమాతకు జై' అనే నినాదాలు మిన్నుముట్టినవి. దాదాపు లక్షమంది ప్రేక్షకులు ఈమహాసభకు హాజరైనారు.

"భారత రాజ్యాంగ పరిషత్తు చేసే నిర్ణయాలు తమను ఏవిధంగానూ బాధించవని బ్రిటిష్ ప్రభుత్వం అనుకుంటున్నది. ఏవో నిర్ణయాలుచేసి, వాటినొక వెండి పళ్లెంలో పెట్టుకొనివెళ్లి 'మహాప్రభో వీటిని దేనరవారు చిత్తగించాలి' అని బ్రిటిష్ ప్రభుత్వాన్ని ప్రాధేయపడడానికి మేము రాజ్యాంగపరిషత్తులో చేరలేదని ఖండితంగా చెబుతున్నాను. బ్రిటిష్ ప్రభుత్వం ఏమి చేస్తుందనే విషయాన్ని ఆలోచించడమే మేముపూర్తిగా మానివేశాము. అదిక్షేమకార్యక్రమంలో లేనేలేదు. మనలో మనకు కొన్ని అభిప్రాయభేదాలు వున్న సంగతి మనకు తెలుసు. వాటిని మనమే పరిష్కరించుకుంటాము. అన్యుల ప్రమేయాన్ని ఏవిధంగానూ సహించం," అనికూడా నెహ్రూ ఉద్ఘాటించాడు.

నెహ్రూ - గాంధి సమావేశం వాయిదా

శ్రీరాంపూర్, డిసెంబరు 16: కేరళ కొమిల్లాలో జరుగవలసిన గాంధి-నెహ్రూ సమావేశం జరుగదని రూఢిగా తెలుస్తున్నది. 14 వ తేదీ రాత్రి పండిట్ నెహ్రూవద్ద నుండి ఒక ప్రత్యేక సందేశం తీసుకొని గాంధీజీవద్దకువచ్చారు. గాంధీజీ సమాధానం పట్టుకొని ఆ వార్తాహరుడు వెంటనే నెహ్రూవద్దకు వెళ్లిపోయినాడు. పండిట్ నెహ్రూవద్దనుండి తిరిగి సమాధానం వస్తుందనుకుంటున్నారు. గాంధీజీ కొమిల్లావెళ్లేందుకు జరిగిన ఏర్పాట్లు అన్నీరద్దయినవి.

స్వతంత్ర భారతదేశ శక్తి అప్రతిహతము

కలకత్తా వాణిజ్యమండలి వార్షికసభలో నెహ్రూ ప్రసంగం

కలకత్తా, డిశంబరు 16: "స్వతంత్ర భారతావని భవిష్యత్తును మే మెలా నిర్మింపబూనుకొన్నామో, స్వతంత్ర భారతావనిలో స్థితిగతు లెలా ఉంటాయో తెలుసుకోవాలని మీలో చాలామంది కుతూహల పడుతున్నారనుకొంటాను ప్రపంచ దేశాలతో భారతదేశం ఎలాంటి సంబంధబాంధవ్యాలను పెంపొందించుకొంటుందో, ప్రస్తుతం నిర్దుష్టంగా చెప్పలేము. కాని ఊహించవచ్చు. ఇతరదేశాలతో మెలగవలసినటలో నే నావంతయు సందేహించుట లేదు."

అని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కలకత్తా అసోసియేటెడ్ చాంబర్సు ఆఫ్ కామర్సులో ఉపన్యసిస్తూ, స్వతంత్ర భారతావని యితర ప్రపంచరాజ్యాలతో యెలాంటి సంబంధాలను కలిగి ఉంటుందో సజ్జాత్రంగా సూచించాడు.

నెహ్రూ ఇంకా ఇలా ఉపన్యసించాడు:

"ఇప్పటికి 150 సంవత్సరాలుఇండియా ఇంగ్లాండుల మధ్య సాగుతున్న సంఘర్షణలో ఉభయదేశాలు పరస్పరం, ప్రచ్ఛన్నంగానూ, బాహాటంగానూ కొన్ని సంబంధాలను పెంపొందించుకొన్నాయి. ఇంగ్లాండుతో భారతదేశ సంబంధాలకు వర్తించినంతవరకు, యిప్పటికి 150 సంవత్సరాలుగా వస్తున్న యీ సంబంధాలు ఒక్కటుణతో తెగత్రెంపులు చేసుకోబడేగావు. మన భవిష్యత్తును, విమర్శారితంగాచేసే, విధంగా యీ తెగత్రెంపులు సంభవిస్తేతప్ప, ఇంగ్లాండు, భారతదేశాల మధ్య సంబంధాలు అనేకమందల విధాలుగా కొనసాగుతూనే ఉంటాయి. తనతో, అత్యంత సన్నిహిత మైత్రినికలిగి ఉండే దేశాలతో భారతదేశం అమితంగా ఆకర్షింపబడే మాటవాస్తవం. నేటి ప్రపంచపరిస్థితులనుబట్టి చెప్పాలంటే భారతదేశం యీనాడు ఆర్థిక, రాజకీయ, వాణిజ్యరంగాలలో బలవత్తరంగా ఉంది. కొంచెం మెరుగుగా చెప్పాలంటే, దేవరనూడిస్థితిలో భారత దేశం అందవేసిన చెయ్యి. వైదర్శిక స్వరూపాన్ని బట్టిగూడా అఖండ భారతావని ఆమోదంలేకుండా యావదాగ్నేయ ఆశయాలు పర్తకవిషయంలో గాని, రక్షణవిషయంలో గాని యింక మరేవిషయంలోనైనా పరేయేమీ జరగటానికి వీల్లేదని, జరగదని చెప్పవచ్చు. ప్రస్తుతం భారతదేశం బలీయమైనది. ఆర్థికంగా సాటిలేనిది. నేటి యీ పరిణామదశ పూర్తి అవగానే, ఒక్కదుసులో ముందంజ వేసి ప్రపంచదేశాలలో తన ఉచిత స్థానాన్ని భారతదేశం పరిగ్రహించగలదు. వాణిజ్యరీత్యాచూస్తే, పారిశ్రామికంగా బలీయమైన అమెరికా మొదలగు దేశాల

(2 వ పేజీ చూడుడు)

ఆంగ్లో ఈజిప్షియన్ సంధి సంప్రదింపుల్లో అమెరికా లాలూచీ!

వాఫ్డిస్టు నాయకునిప్రకటన

కెయిరో, డిశంబరు 15: ఆంగ్లో-ఈజిప్షియన్ సంధి సవరణ సంప్రదింపుల్లో అమెరికాగూడా జోక్యం కల్గించుకొన్నదని వాఫ్డిస్టుపక్ష నాయకుడు మాక్రం ఇబీద్ పాషా వెలడించాడు.

ఆంగ్లో-ఈజిప్షియన్ సంప్రదింపుల్లో పాల్గొన్న రాయబారవర్గంలో మాక్రం గూడా ఒక సభ్యుడు. మాజీ ఈజిప్టు ప్రధాని ఈజిప్టు రాయబారవర్గ నాయకుడైన సిద్కీ పాషాను అమెరికాప్రభుత్వం ఒకపత్రాన్ని అందజేసిందనీ, అందులో ఇంగ్లాండుతో మైత్రి ఒడంబడిక చేసుకొంటూ సంధి సంప్రదింపులను ఫలప్రదం చేసుకోమని అమెరికా కోరినదని మాక్రం తెలియచేశాడు.

అమెరికా ప్రభుత్వం పంపిన యీ పత్రాన్నిచూచి తానాశ్చర్యపడ్డట్లు తన మిత్రరాజ్యమైనబ్రిటనుకే ఈజిప్టు కోరికలను మన్నించి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సమర్పించమని అమెరికా సలహాయిస్తే బాగుండేదని తానభిప్రాయపడ్డట్లు మాక్రం ప్రకటించాడు.

విద్యార్థిప్రదర్శనాలపై నిషేధం

ఈజిప్టు ప్రధాని నోక్రాషీపాషా ప్రకటన

కెయిరో, డిశంబరు 15: "కొన్ని రాజకీయపక్షాలు రాజకీయరంగంలోకి విద్యార్థులను నెట్టి దేశంలో అల్లర్లను సృష్టించమని వీరిని పురికొల్పుతున్నారు. కాబట్టి యికనుంచి విద్యార్థులుచేసే ప్రదర్శనాలు శాసనరీత్యా నిషేధింపబడ్డాయి. ఈజిప్టు అత్యంత క్లిష్టతరమైన పరిస్థితులను యీనాడెదుర్కొంటున్న సంగతి విద్యార్థులు గుర్తుంచుకోవాలి. కాబట్టి యీ తరుణంలో దేశంలో శాంతి కాపాడడ మెంతైనా అవసరం. శాంతి సాధనకు ప్రభుత్వం అన్నివిధాలా పనిచేస్తుంది" అని ఈజిప్టు ప్రధాని నోక్రాషీపాషా నేడు అధికారరీత్యా ఒక ప్రకటన చేశాడు.

'మనము కోరునది పరపరిపాలనాంతమేగాదు; వాస్తవమైనస్వాతంత్ర్యం'

కాశీ హిందూ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవసభలో రాజేన్‌బాబు ప్రసంగం

కాశీ, డిసెంబరు 15: కాశీకాశీ ప్రభుత్వ ఆహారశాఖసభ్యులు డా॥ రాజేంద్రప్రసాద్ గారు నేడు కాశీ హిందూ విశ్వవిద్యాలయ పట్టప్రదానోపన్యాసము గావించెను. విశ్వవిద్యాలయము యొక్క 30 సంవత్సరముల జీవితములో మొదటిసారి పట్టప్రదానోపన్యాసము హిందీలో ముద్రింపబడి, హిందీలో గానింపబడెను.

పట్టప్రదానసభ ప్రారంభంకాగానే ఉపాధ్యక్షులను సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు భగవద్గీతనుండి కొన్నిశ్లోకములు చదివిరి. తరువాత పండిత మదన మోహనుని నిర్యాణమునకు సంతాపము తెలిబుచ్చుటకు రెండునిమిషములు అందరు నిశ్శబ్దముగా నుండిరి. పండిత జవహర్‌లాల్ నెహ్రూగారికి డాక్టర్ ఆఫ్ లెటర్సుపట్ట మొసంగినస్వాము సభాసదులు హర్షధ్వానములు, కాంగ్రెస్‌నినాదములు గావించిరి.

డా॥ రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

విశ్వవిద్యాలయ సంస్థాపకుడును, నిర్మాతయునగు శ్రీ॥ శ్రీ॥ పండిత మదన మోహనమాలవ్యా నిర్వర్తించిన మహత్కార్యమునకు కృతజ్ఞత వెల్బుచు డా॥ రాజేంద్రప్రసాదుగారు ఉపన్యాసము ప్రారంభించిరి. ఈ విశ్వవిద్యాలయములో లభ్యమగుచున్న విజ్ఞానశాఖ యుండరాదని, హిందీ భాషలో విద్య గరపవలెనని పూజనీయుడగు పండితుడు వాంఛించియుండెనని, అందు మొదటిది నెరవేరెనని, రెండవది యింకను నెరవేరవలసియున్నదని డా॥ రాజేంద్ర ప్రసాద్ గారనిరి. గత 30 సంవత్సరములలో హిందీ

(2 వ పేజీ చూడుడు)

పరిషత్ సభనుంచిఅస్సాంనిష్క్రమణ

గాంధిజీ సలహాకై రాష్ట్రనాయకుని ప్రయాణం

కలకత్తా, డిసెంబరు 15: రాజ్యాంగ పరిషత్తు సెక్షనులలో ఏర్పడే వివిధసమస్యలనూ మాంసులు మెజారిటీ వోటు ద్వారానే పరిష్కరించవలసి వుంటుందని బ్రిటిషు ప్రభుత్వంవారు మొన్నటి ప్రకటనలో స్పష్టపరిచి వున్నారు. ఈ పరిస్థితులలో కూడా అస్సాం ప్రతినిధులు భారతరాజ్యాంగ పరిషత్తు సమావేశంలో పాల్గొంటూ వుండవలసిందేనా?

అస్సాం రాష్ట్రకాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శి మహేంద్రమోహన్ చౌదరీగారు ఒక ప్రకటనను చేస్తూ ఈ ప్రశ్నకే సమాధానమిస్తూనారు. ఈవిషయమైమహాత్మాగాంధి సలహా తీసుకోడానికిగాను వీరు శ్రీరాంపూరుకు ప్రయాణమైవెళ్లారు.

చౌదరీగారు ఇంకా ఇలాకూడా తెలియజేస్తున్నారు: "అస్సాం శాసనసభ ఆదేశానికి బద్ధులై అస్సాం ప్రతినిధులు భారతరాజ్యాంగ పరిషత్తుకు హాజరవుతున్నారు. సెక్షనులో సాధారణ మెజారిటీవోటు తీసుకొని రాష్ట్ర రాజ్యాంగాన్నిగాని, రాష్ట్రవర్గీకరణనుగాని పరిష్కరింపబూనకుండే పక్షంలో అస్సాం ప్రతినిధులు పరిషత్తు సెక్షను సమావేశంలో పాల్గొనడానికే నిరాకరించవలెనన్నదే అస్సాం శాసనసభ ఆదేశం. ప్రస్తుతం బ్రిటిషుప్రభుత్వం చెబుతున్న అన్వయాన్నిబట్టి పరిష

(2-వ పేజీ చూడుడు)

'బ్రిటిష్ ప్రవర్తనమార్తేనే వారితో మనస్నేహం'

"ఇప్పట్టున బ్రిటిషుప్రభుత్వం కనబరిచే ప్రవర్తనపైనే, బ్రిటన్‌తో భారతదేశం ఏర్పరుచుకొనే భవిష్యత్ సంబంధాలు ఆధారపడి వుంటవి. ప్రపంచంలోని వివిధదేశాలతోనూ- చివరకు బ్రిటన్‌తోకూడా- స్నేహంగా వుండవలెననే మనం కోరుకున్నాము. ఐతే భారతదేశం సంపూర్ణస్వాతంత్ర్య సాధనకై అనుసరించే మార్గంలో బ్రిటిషుప్రభుత్వం ఏ విధమైన ఆటంకాలూ కలుగజేయకుండా వుండే పక్షంలో మాత్రమే బ్రిటనతో భారతదేశం స్నేహంగా వుంటుంది. ఇదివరలో బ్రిటిషుప్రభుత్వం చేసిన అపభ్రంశాలన్నిటినీ మనం మరచిపొచలిచాము. భారతదేశవిషయంలో బ్రిటిషుప్రభుత్వం సత్యంగా వర్తించినట్లయితే, బ్రిటనుకు సత్ఫలితాలు సమకూరగలవు. ఇలాగక, పాతప్రవర్తన యథాప్రకారం అపభ్రంశంగానే వున్నట్లయితే, సత్ఫలి

(2 వ పేజీ చూడుడు)

స్వతంత్ర అజర్బైయిజాన్ రాష్ట్రం ఇరాన్ అధీనరాజ్యమైనది

తిరుగుబాటుదారులకు రష్యా నైతికసహాయం

లండన్, డిసెంబరు 15: "పరిష్యా-రష్యా సరిహద్దుకు దాపుగా ఉత్తర పరిష్యాలో ఉన్న అజర్బైయిజాన్ స్వతంత్ర పాలనా రాష్ట్రం తిరిగి పరిష్యా సామ్రాజ్యంలో చేరిపోవడానికి తనంతతానే నిశ్చయించుకొన్నది" "అని న్యూస్ ఆఫ్ ది వరల్డ్" విలేఖరి క్రిస్టోఫర్ వ్రాస్తున్నాడు.

పరిష్యా ప్రధాని ఘవాంసల్తానే అజర్బైయిజాన్‌లో ప్రవేశించి రాష్ట్రీ ఎన్నికలను పర్యవేక్షిస్తాడు అజర్బైయిజాన్ ప్రజాస్వామిక పక్షనాయకులు, టుడీ రాజకీయ పక్షవాదులు అంతర్ధానమయ్యారు.

సైనిక కార్యాలయం ప్రకటన

"అజర్బైయిజాన్ దక్షిణభాగంలో ఉన్న మియాన్ డోఆబ్ నగరంగూడా నిన్న పరిష్యన్ సేనలకైవశమైంది. పరిష్యన్ ప్రభుత్వసేనలను ప్రతిఘటించినవారు బాగా దెబ్బతిన్నారు. మియాన్ డోఆబ్ నగరపతనంలో తుర్కిష్ ప్రభుత్వనాయకుడు ఘాజీమహమ్మద్ పరిష్యా సేనానికి లొంగిపోయాడు. ఈ ఘాజీమహమ్మద్ ప్రభుత్వం సైరుతి అజర్బైయిజాన్ నగరాలపై పరిపాలన సాగిస్తూ అజర్బైయిజాన్ ప్రజాస్వామిక పక్షంతో సన్నిహిత సంబంధం కలిగి ఉండేది. ఇప్పుడీ ప్రభుత్వం పరిష్యా ప్రభుత్వ సేనలకు దాసోహం అన్నది. దక్షిణ అజర్బైయిజాన్‌లోని మియాన్ డోఆబ్, సాహిన్‌డెజ్ మొదలగు ఆక్రమిత నగరాలలో కర్ఫ్యూ, మార్షల్ 'లా' అమలుపర్చబడ్డాయి. అని పరిష్యా ప్రభుత్వసైనికకార్యాలయంనుండి యివ్వాళ ఒక ప్రకటనలో వెలువడింది. క్రిస్టోఫర్ యిలా వ్రాస్తున్నాడు.

"ప్రభుత్వ సేనలకుకొంతకాలం పాటైనా సాయుధ ప్రతిఘటన తీరు. అందుచేతనే తలనని తలుపుగా ఒక్క రోజులో పరిష్యా ఆంతర్యుద్ధం పూర్తియై పోయి అజర్బైయిజాన్ లొంగుబాటుకు కారణము చెప్పడానికి వీల్లేదు. మొదటినుంచీ, అజర్బైయిజాన్ స్వాతంత్ర్యసాధనకు, పరిష్యా దేశభక్తులైన అజర్బైయిజాన్ ప్రజలు బలవంతంగా రక్తపాతంతో గూడిన అంతర్యుద్ధంలో యీడ్వబడ్డారు: ఈనాడు యీ కష్టమాచిన అజర్బైయిజాన్ ప్రజలు, "ఘనం చిరంజీవినావాలి" మా దేశానికి దేశీయులకు ఒప్పగించజూచిన ద్రోహులు మరణించాలి" అనే నినాదాలు చేస్తున్నారు. ఇదంతా చూచి, అజర్బైయిజాన్‌కు "స్టాలిన్" గా ఉన్నపిషేవారి, ఆయన ప్రజాస్వామిక పక్షనాయకులు పలాయనం చిత్తగించారంటే ఆశ్చర్యమేమీలేదు. వీరు టాబ్రిజ్ నగరంనుంచి 100 లారీలలో వస్తుసామాగ్రి దోచుకొని పారిపోయారట 'యుడే' పార్టీవారులు చాలామంది ప్రజావృష్టిని పడకుండా ప్రచ్ఛన్నంగా సంచరిస్తున్నారు.

పోతే యీ అజర్బైయిజాన్ తిరుగుబాటు దార్లకు, నైతిక సహాయం కన్న

(2వ పేజీ చూడుడు)

తెలియచేయు

మద్రాసు నగరములోను, ఇతర చోట్లను గవర్నమెంటు ఆస్పత్రులకు 1947 ఏప్రిలు 1 వ తేదీనుండి, 1948 సం॥ మార్చి 31 వ తేదీవరకు కావలసిన ఆహార పదార్థములు యితర అనుపత్రి సామానుల సప్లయి చేయుటకు, ఆయా ఆస్పత్రుల నూపరింటెండెంట్లచే టెండర్లు 1947 సం॥ జనవరి 6 వ తేది సోమవారము మధ్యాహ్నము 2 గంటలవరకు తీసికొనబడును.

మద్రాసులోని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలో దేనియందు గాని, లేక ఏ గవర్నమెంటు ప్రెజరీలో గాని, "XXVII మెడికల్ మిసిలినియస్" హెడ్డుక్రింద, మద్రాసు గవర్నమెంటుచే ఒక యూపాను మాత్రము జమకట్టి దరఖాస్తులతోనూ ఆయా ఆస్పత్రులకు దరఖాస్తు చేసినయెడల కావలసిన వస్తువుల షెడ్యూలు, టెండరు మరలు అచ్చుకూలి, 2 టెండరు ఫారములు సప్లయి చేయబడును.

చేకొందిన కెమిస్టులకు జాంపిల్ ఉచితము.



ఉబ్బసము

ప్రపంచ ఖ్యాతిగాంచిన "లక్షణఖాలి" ఉబ్బసమును ఒక మోతాదులోపోగొట్టును. 7-1-47 కార్డుమీద తీసుకోవలెను. లాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
MAHATMA SREE JANAKI SEWASHRAM, Chitrakot, U. P.

కావలెను

ట్రాలీలకు, ట్రయిసికిల్సుకు టైర్లు, వైకిలు పెడల్సు, గ్రీస్సు, హోసు, హిల్సు, సోప్సు, సర్జికల్ ట్యూబింగులు, బెలూనులు మున్నగు రబ్బరు సామగ్రులకు రాష్ట్రమం దంతటను, సోలు డిస్ట్రిబ్యూటరులు కావలెను.
MODERN RUBBER MFG. CO., Tardeo, BOMBAY.

బజారులో దొరికే అన్నిటికన్నా నాణ్యములోను, మన్నికలోను ఉత్తమమైనవి. అన్నిరకాల అభిరుచులకు తగిన డిజైనులు.
ప్రతినిధులు లేని ప్రదేశములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.
మరకులకు, పచిత్రమైన ఉచిత కేటలాగుకు యీక్రిందివారికి వ్రాయుడు:
N. KRISHNAPPAIA & Co., Kadri Road, MANGALORE. (S. I.)

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లి.
2, రాయల్ యెక్ఛేంజ్ప్లేస్, కలకత్తా.
చందాపేసిన మూలధనం రు. 4 కోట్లు
చెల్లించిన మూలధనము రు. 2 కోట్లు
రిజర్వుఫండు రు 17½ లక్షలు
శ్రీ జి. డి. బిర్లా (చైర్మన్)
శ్రీ ఎం. ఏ. ఇస్పహాని (వైస్-చైర్మన్)
శ్రీ రమణలాల్ జి. చరయ్యా (వైస్-చైర్మన్)
ఈ బ్యాంకు అన్నివిధము లైన బ్యాంకింగు వ్యాపారము చేయును.
ఇండియాలో ముఖ్యమైన నగరము లందును, విదేశములలోనుబ్రాంచీలు ఏజన్సీలు కలవు.
బి. ఆర్. తాహార్, జనరల్ మేనేజరు.
H.O.-11 డిండిక్ట్రీట్, మద్రాస్
వి. ఆర్. కె. అప్పయంగార్, మేనేజరు
[illegible] రోడ్ (దక్షిణ [illegible]) [illegible], మేనేజరు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ మార్గశిర బ॥ దశమి
1946 సం॥ డిశం 17 మంగళవారం
సం॥ దశమి తె 6-21 వా ప 12-44 వర్జ్యం రా 9-25 ల 11-9 కు.
బు॥ ఏకాదశి డిశం 18 బుధవారం
బు॥ ఏకాదశి 24-0 చి ప 2-44 వర్జ్యం రా 8-55 ల 10-41 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ మార్గశిర బ॥ దశమి మంగళవారము

స్వదేశీయులతో సమాధానపడవలెను

బ్రిటిషు కామన్సులో జరిగిన చర్చ సందర్భమున చర్చిలుగారు మొదలైన కన్సర్వేటీవులు, ప్రదర్శించిన వైఖరి, ముస్లిములీగు నాయకుడైన జిన్నాగారికి, అమిత సంతోషము, సంతృప్తి నిచ్చినట్లున్నది. లండను కింగ్సువేహాలు నందు ఆయన ఇచ్చిన ఉపన్యాసము, చర్చిల్‌గారికి, వారి అనుచరులకు అభివందనములు తెలుపుట తప్ప మరి వేరు కాదు. "ఇపుడు బ్రిటిషు ప్రజలవైఖరిలో మార్పుకలిగినది." అని జిన్నాగారు తృప్తిని వెల్లడించిరి.

భారతసమస్యా పరిష్కారము, స్వదేశమున గాక, లండను నందు జరుగునట్లుగ ఆయన వ్యూహమును పన్నెను. అది వట్టిభ్రమతో కూడినదని, బ్రిటిషు ప్రభుత్వము పక్షమున మాట్లాడిన అలెగ్జాండరు గారి ఉపన్యాసమువల్ల తేలిపోయినది. లీగు చేరనంత మాత్రమున, రాజ్యాంగపరిషత్తు కార్యక్రమము నిలిచిపోదనిరి. అంతేకాక, లీగు పాల్గొనక పరిషత్తు నిర్మించిన రాజ్యాంగమును బ్రిటిషు ప్రభుత్వము ఆమోదించునా అన్నప్రశ్నకు ప్రస్తుతము సమాధానము నివ్వ నిరాకరించిరి. "ప్రస్తుతము, బ్రిటనుకు, భారతదేశమునకుఉన్న భేదాభిప్రాయము, కార్యక్రమవిధానమును గురించి భారతీయులలో ఉన్న భేదాభిప్రాయములు తప్ప మరేమీలేవు." అని అనుటయే గాక, "పరిషత్తులో, సమాధాన పడవలసినదిగ వారిని మనము ప్రార్థించవచ్చును" అనికూడ తెలిపిరి. పరిషత్తులో కనుక స్వతంత్రతతోనూ, అల్పసంఖ్యాకుల హక్కులకు హానికరము గానట్టి రాజ్యాంగమును నిర్మించిన, దానిని అంగీకరించి, రాజ్యాధికారమును భారతీయులపరము చేయుటకభ్యంతరముండదని స్పష్టపరచిరి.

కాబట్టి, సమాధానమార్గము, పరిషత్తులో చేరి, కాంగ్రెసుతో రాయబారములు సడిపినగాని, లభించదని, జిన్నాగారు, శ్రీ అలెగ్జాండరుగారి ఉపన్యాసమును విని మీదట వైస్రాయి గ్రహించవలసియున్నది. కాంగ్రెస్ కార్యవర్గతీర్మానమును పునస్కరించుకొని, మే 16 ప్రకటన అంశములను స్పష్టీకరించుచూ, "పరిషత్తు సమావేశమైన తరువాత, దాని కార్యనిర్వహణలో తాము కలిగించుకొనవలెనని మే 25 ప్రకటనలో అమాత్యత్రయము తెలిపియుండిరి. ఇపుడు దానికి భిన్నముగ ప్రవర్తింపజాలరు. వర్గీకరణవిషయమునకూడ, కాంగ్రెసు వ్యాఖ్యానార్థములు, సరికావని, చెప్పగలుగుదుము గాని, రాజ్యాంగమును ఉల్లంఘించి, వారేమియు అభ్యంతరము తెలుపజాలరు; బ్రిటిషు ప్రభుత్వమును తృప్తిపరచవలసినది మైనారిటీ రక్షణవిషయముల మాత్రమే. పాకిస్తానును తిరస్కరించి రాజ్యాంగమును, పరిషత్తే నిర్మించవలసి యున్నదన్నపుడు, బ్రిటను - భారతదేశములు, తేల్చుకొనవలసినది, యూనియనుకు సంబంధించిన సమస్యయేగాని, రాష్ట్రముల వర్గీకరణగురించి, ఏ మాత్రమునూ కాదు. అమాత్యత్రయ పథకము, కొన్నిప్రతిపాదనలు, కొన్ని సూచనలుమాత్రమేగాని చట్ట మేమాత్రము కాదు. పరిషత్తు సభ్యులు, పరస్పర అంగీకారముతో తమ ఇష్టమువచ్చినరీతిగ దానిని మార్చుకొనవచ్చును. అంతేగాని బ్రిటిషు ప్రభుత్వమునకు పథకమును మార్చుటకు అధికారములేదు. ఈ అంశమును గుర్తించినందువల్లనే, వర్గీకరణకు సంబంధించిన సమస్యను వ్యాఖ్యానించుటకు గాను ఫెడరల్ కోర్టుకు పంపవలసినదిగ సూచించిరి. దీనికి జిన్నాగారు అంగీకరించుటలేదు. ఫెడరలు కోర్టు నిర్ణయమును, అమలుజరిపిన తమ కంగీకారమని బ్రిటిషు ప్రభుత్వముకూడ చెప్పలేదు. ఫెడరలు కోర్టు తనుక, కాంగ్రెసు తెలిపిన వ్యాఖ్యానము సవ్యమైనదని న, "ఇష్టపడని ప్రదేశములకు, రాజ్యాంగమును అమలుజరుపము" అన్న 6 డిశంబరు ప్రకటన వృథా కావలసియున్నది. అలాకాక, కేవలము, ప్రదేశముల, ఇష్టాయిష్టములనేపరిగణించవలసిన, సెక్షను లుగాగాక, రాష్ట్రములకు ప్రత్యేకముగా రాజ్యాంగమును తయారు చేసికొను హక్కు నివ్వవలసి యున్నది. ముస్లిములీగు కోరినంత మాత్రమున కొన్ని రాష్ట్రములను, వారికి చెందినవిగా పరిగణించుటకు వీలులేదు. ఇతరులు, అన్ని రాష్ట్రములు తమవేనని కోరుటకు హక్కున్నది.

పరిషత్తును సర్వ స్వతంత్ర సభగా నెంచుటకు జిన్నాగారీక్రింది అభ్యంతరములను తెలిపిరి. "మా వ్యవహారములలో ఇతరులు కలిపించుకోవలెననిమాఅభిప్రాయము కాదు. కాని, పరిషత్తులో అధిక సంఖ్యాకులు, తమ ఇష్టము వచ్చినట్లు, నిర్ణయము తరువాత నిర్ణయములనుచేసి, అంగీకరించమని, అల్పసంఖ్యాకులైన ముస్లిములకు, బ్రిటిషు ప్రభుత్వమునకు చెప్పకుండా ఉండగలందులకు గాను, అసలు పథకములోనే ఒక ఏర్పాటు ఉండవలెనని, మేము కోరుచున్నాము" కాంగ్రెసు అమాత్యపథకమును అంగీకరించలేదను గాదమరు ప్రచారము నిమిత్తము ఏవిధముగ ఉపయోగించుకొన్నారో పైన చెప్పిన అభ్యంతరము కూడ అదేవిధముగ సత్యదూరమని చెప్పవలసి యున్నది. పరిషత్తును, కాంగ్రెసు సర్వస్వతంత్రసభయని పట్టించినది, బ్రిటనుకు, భారతదేశమునకు సంబంధించినంతవరకు గాని, ఆంతరంగిక విషయములలోనూ, అల్పసంఖ్యాకుల విషయములలోనూ కాదు. ఆ అంశమును కాంగ్రెసు కార్యవర్గము, జూన్‌లో చేసిన వాగ్దాన తీర్మానముద్వారా స్పష్టపరచినది. అంతేకాక, సెక్షను సమావేశములందు కూడ పాల్గొనెదమని, తెలియజేసినది.

కాంగ్రెసు గడువు, వర్గీకరణ విషయమున, బ్రిటిషు ప్రభుత్వ వ్యాఖ్యానమును అంగీకరించిన పరిషత్తులో పాల్గొనుటగురించి ఆలోచించుటకు లీగు కౌన్సిలును సమావేశ పరచెదనని జిన్నా గారు, తెలుపుచున్నారు. అంతేగాని, పరిషత్తులో పాల్గొనుటకు తమ కౌన్సిలు నిర్ణయించునని చెప్పుటకు వీలు లేదనిరి. తాము కోరినది ఇతరులు అంగీకరింపవలెననుటే గాని, తాము సమాధానమునకు, వచ్చు సూచనలు వారేమియు కనుపరచుట లేదు. "సవ్యమైన ఒడంబడిక, సాధ్యమైన పక్షములో, కొంత వదలుకొనినా, ప్రమాదము లేదని నావిశ్వాసము" అని జిన్నాగారు ఒక తీయనిమాట అనిరేగాని, ఆచరణవిషయమున ఆభావమును కనుపరచుట లేదు. కాంగ్రెసు పూర్వానుభవము ఇదేవిధముగ నున్నది. రాజీపడు విషయమున కాంగ్రెసు అనేక ప్రయత్నములు చేసి విసిగిపోసారినది. ఇపుడుకూడ సిద్ధముగనే యున్నది. అమాత్యత్రయపథకము నిర్వహింపబడకపోయిననూ, దానిని నిర్మాతలు, క్రొత్త రాజ్యాంగము అమలులోనికి వచ్చువరకు వర్గీకరణతప్పదని వ్యాఖ్యానించినప్పటికీ, ఫెడరల్ కోర్టు అభిప్రాయమునకు కట్టుబడ సిద్ధముగా నుండుటయేగాక, తమకుదామై (లీగుప్రతినిధులు పరిషత్తుకు రాకపోయినా) ఫెడరల్ కోర్టు అభిప్రాయమును పొంద సిద్ధపడుచున్నారు. లీగుతో సమాధానమును ఆశించనివారు, తక్కువ సంఖ్యవారిని త్రోసివేసి నిర్ణయములను చేయదలచినవారు ఈ విధముగ వ్యవహరింపరు. కాబట్టి జిన్నాగారు ఈ అంశమును గుర్తించి, భారతస్వాతంత్ర్యమునకు విముఖులైన బ్రిటిషువారి నాశ్రయింపక, స్వదేశీయులైన వారితో రాజీపడి, పరిషత్తులో పాల్గొని, భారతస్వాతంత్ర్యరాజ్యాంగనిర్మాణములో తాముకూడ పాల్గొనెదరుగాక! లేనియెడల ఆయన ఈమహత్తరసంఘటనలోపాల్గొను అవకాశము పోగొట్టుకొనినవారవుదురు.

అస్సాం నిష్క్రమణము

(1 వ పేజీ తరువాయి)

స్టు సెక్షన్ సమావేశంలో ఏర్పడే విభిన్నసమస్యలనూ మామూలు మెజార్టీ వోటుతోనే పరిష్కరించబోతున్నట్లు స్పష్టపడుతున్నది. ఇందువల్ల, అస్సాం ప్రతినిధులు అసలు రాజ్యాంగ పరిషత్తు సమావేశంలోనే పాల్గొనడం యుక్తమా అయుక్తమా అనే సమస్య ఇప్పుడు ఏర్పడింది. ఇది కేవలం రాష్ట్రప్రాధాన్యంగల సమస్య మాత్రమేకాదు. అంతకంటే ఎక్కువ ప్రాధాన్యంగల సమస్య. ఏదోఒకటి తేల్చుకోడానికే గాంధీజీ సలహా తీసుకోవలసిన అవసరం ఏర్పడింది."

నెహ్రూ స్పష్టీకరణ

(1 వ పేజీ తరువాయి)

తాలు సమకూరగలవని బ్రిటిష్‌వారు ఆశించడానికి వీల్లేదు.

"మనం స్వాతంత్ర్యభవనాన చాలావరకు పురోగమించాడు. తిరిగి వెనకకు మళ్లడం అసంభవం. భారతదేశం ముందుకు, ముందుకు పురోగమిస్తున్నది.

ప్రపంచ రాజకీయ దృష్టిలో భారతదేశ గౌరవ ప్రతిష్ఠ ఈనాడు హెచ్చింది. దక్షిణాఫ్రికా భారతీయసమస్యపై ఐక్యరాజ్యసమితిలో భారతదేశానికి చేకూరిన అఖండవిజయమే ఇందుకు నిదర్శనం. అనేక ఇతరరాజ్యాలతో భారతదేశం సంబంధాలను ఏర్పాటుచేసుకుంటున్నది. రాయబారులను పంపుతున్నది. ప్రపంచరాజ్యక్రేణిలో భారతదేశం ఉన్నతస్థానాన్ని ఆక్రమించబోతున్నదనే భావాన్ని ఈ పరిణామములు బలపరుస్తున్నవి. ఈ విధంగా మనం పురోగమిస్తున్న పురోగమనంలో భారతదేశ భాగ్యతకూడా ఎక్కువపుతున్నది. ఇక మనమధ్యలకు మనమే ప్రధానచిత్తంతో ఆలోచించుకోవలసి వున్నది. దేనిపాని కలహాలలో చిక్కుకొని మన భవిష్యత్తునే మనం నాశనం చేసుకోకూడదు. దేశస్వాతంత్ర్యాన్ని ఇంకా మనం సాధించవలసి. సంపూర్ణస్వాతంత్ర్యమనే మన గమ్యస్థానాన్ని పూర్తిగా చేరకపూర్వమే మనమధ్యలో మనం పలహరించుకూడదు.

ఈ క్లిష్టసమయంలో ప్రజలందరూ ఏకంకావడం అవసరం. మన స్వాతంత్ర్య సాధనకు ఇక అడ్డుపడేశక్తి ఏదీలేదు. కాబట్టి, ప్రజలు నిరుత్సాహపడవలసిన అగత్యంగాని, సహనాన్ని కోల్పోవలసిన అగత్యంగాని ఏదీలేదు. కొంతమంది అల్లరిచేయడానికి, అశాంతి రేకెత్తించడానికి పూనుకోవచ్చు. అట్టి చర్యలను ప్రజలే అరికట్టాలి. ఒక్కమాట చెబుతున్నాను. దీన్ని మీరు నమ్మండి. ఇక మనదేశంపై బ్రిటిషుప్రభుత్వం అధికారం చెలాయించడమన్నది కల్ల. పరిపాలనాధికారం ప్రజల చేతిలోనికి వస్తున్న ఈ మార్పు సమయంలో నే అవాంఛనీయమైన ఆనేక పరిస్థితులు పరిభవిస్తవి. ఇప్పటివరకూ జరిగిన శోచనీయమైన సంఘటనలన్నీ కేవలం తాత్కాలికమైనట్టివే. ఇకముందు కూడా ఏవిధమైన చిక్కు ఏర్పడినప్పటికీ ప్రజలు ధైర్యసాహసాలతో దాన్ని ఎదుర్కోవడం అవసరం.

గత ఇరువైఆరు సంవత్సరాలనుంచీ కాంగ్రెసు బ్రిటిషుప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తూ వచ్చింది. ఐతే, ఈ స్వాతంత్ర్య సమరంలో ఏనాడూ బ్రిటిషువారిపై భారత ప్రజలలో విద్వేషాన్ని ప్రచారం చేయలేదు. మనం సాగిస్తున్న సమరం కర్తృత్వలమీదకాకుండా కాబట్టే, బ్రిటిషుపరిపాలనమీదనే కాబట్టే బ్రిటిషువారు ఇటికి మనదేశంలో యథేచ్ఛగా సంచరించడానికి ఎట్టి అభ్యంతరమూ లేదు. మనం సాగిస్తున్న సమరం ఏ ఒకవర్గం మీదనో, ఏ ఒక గుంపుమీదనో కాదు. తమ ప్రత్యక్ష ప్రతిఘటనంతా కాంగ్రెసుతోనే అనీ, బ్రిటిషుప్రభుత్వంతోనే అనీ ముస్లిలీగు బాహాటంగా ప్రచారం చేసింది. ఈ విధంగా ప్రచారంచేయడం భారతదేశంలోని వివిధవర్గాలలో మతవిద్వేషాన్ని పురికొల్పడమే. బెంగాలు, బీహారు, బొంబాయిలోని అమాయక ప్రజల హత్యకే ఈప్రచారం దారితీస్తున్నది. తాము తలపెట్టిన ప్రత్యక్ష ప్రతిఘటనవల్ల ముస్లింలీగు వారు తమ లక్ష్యమైన పాకిస్థాన్‌ను ఏపాటి చేరగలిగారని ప్రశ్నిస్తున్నాను. ఈ కార్యక్రమంవల్ల ముస్లిలీగు సాధించింది ఏమీ లేదు. తరతరాలనుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలలో విద్వేషాన్ని మాత్రమే రేకెత్తించగలిగింది. మన శత్రువులకు సంతృప్తిని మాత్రమే చేకూర్చగలిగింది.

భారతసమస్యకు పాకిస్థాన్‌స్థాపన పరిష్కారమార్గంకాదు. ఏవిధమైన భారతస్వాతంత్ర్యమూ లేకుండానే కోట్లకొలది హిందువులు, ముస్లిములు అటు పాకిస్థాన్‌లోనూ, ఇటు హిందూస్థాన్‌లోనూ వుండిపోవలసివస్తుంది. పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ మన సాంఘికసమస్య పరిష్కారం కాజాలదు. ఇంతపెద్ద ఎత్తున జనాభాను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి మార్చడమన్నది హాస్యాస్పదమైనవిషయం.

ఒక కుక్కతో మరొక కుక్కతోను అణగదొక్కి శాంతియత్నాలలో బ్రిటిష్‌సేనలను ఉపయోగించడానికి విల్లేదని బ్రిటిష్ కామన్సుసభలో చర్చిల్ ఉపన్యసించాడు. భారతదేశంలో బ్రిటిష్‌సేనలతో అవసరమే లేదని కాంగ్రెస్ అనేకసార్లు స్పష్టపరిచేవున్నది. సాధ్యమైనంత త్వరలో బ్రిటిష్‌సేన భారతదేశంనుంచి వెళ్లిపోవాలన్నదే కాంగ్రెస్ అభిమతం. ఈ బ్రిటిష్ సేనల నిష్క్రమణతో, భారతదేశసమస్యలలో అధికభాగం తొలగిపోగలదనికూడా చెబుతున్నాను."

రాజేన్‌బాబు ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

భాష చాల అభివృద్ధిగాంచెనని, దానాపు అన్నిసమయములలోను పాఠ్యగ్రంథములు లభించుచున్నదని, ఒకవేళ రుచివిషయములో నైనను పాఠ్యగ్రంథములు లభ్యముకానియెడల ఆ లోటును సులభముగా తీర్చవచ్చునని, నాగపూరు విశ్వవిద్యాలయము వారు దేశభాషలలో విద్యగరపనిర్ణయించియుండుటచేత ఈ పవిత్రనగరమున చదువుచున్నవారగూడ యిట్టి నిర్ణయము గావింపవలెనని కోరిరి.

బాధ్యత నిర్వహింప సిద్ధముకండు

తదనంతరం డా॥ రాజేంద్రప్రసాద్ గారు గొప్ప ఉద్యమములనుగూర్చియు, జాతీయ విప్లవమునుగూర్చియు, చిరకాలము అస్వతంత్రులుగానున్న ప్రజల తిరుగుబాటును గూర్చియు ప్రస్తావించి పట్టభద్రుల నుద్దేశించి యిట్లనిరి: మీలో యువకులనువారు ముందు ముందు మహత్తరమైన సంఘటనల నసేకము చూడవలసియున్నారు. ముందు రానున్నదాని నెదుర్కొను వాంఛను శక్తి సామర్థ్యములను, బలమును భగవంతుడు మీకు ప్రసాదించుగాక యని కోరుచున్నాను, ప్రార్థించుచున్నాను. మనకు ముందేమి సంప్రాప్తమవునో చెప్పజాలను. మరియొక పోరాటము కేసుండా మనము కోరునది మనకు లభ్యమవునని మనము ఆశించెదము గాక! కాని యిట్లు జరుగక పోయినయెడల, మనల నావరించియున్న శక్తులవల్ల యిది అసాధ్యమగునెడల యెంతటికైనను మనము సంసిద్ధులముగా నుండెదముగాక! కనుక యిప్పుడు మీపైబడిన విధులను, బాధ్యతలను నిర్వహింప సిద్ధము కావలెనని నేడు పట్టభద్రులు పుచ్చుకొనుచున్న యువతీయువకులను కోరుచున్నాను. రాబోవు కాలము చాలా క్లిష్టమయినదని నేను నిజముగా తలచుచున్నాను. ఎందుచేతనన, మనమొక పోరాటము జరుపవలసియున్నది. మనము జరుపవలసినది ఒక్క పోరాటమే దైవయెడల రానున్న కాలము కష్టసమయమని నేను చెప్పియుండెడి వాడనుకాను. ఇదివరలో మనము కష్టములనుభవించియుంటిమి. వాటినిదాటియుంటిమి. ఇకముందు మనమెదుర్కొనవలసిన కష్టములు మరియొక రకమైనవిగా నుండును. వానిని తొలగించుటకు మనము మన నిర్మాణాత్మకమగు ఊహా పోహలనన్నిటిని ఉపయోగింపవలసి వచ్చును. మహత్తరమైన కార్యమును సాధించుటకు మనము సమీకరించుకొనగల బలమునంతటిని మనము సమీకరింపవలెను. నిజమునలో బ్రంచిన యెడల మనకవసరమైనది విదేశీయ పరిపాలనమును తొలగించుట మాత్రమేగాదు. మనకు నిజమైన స్వాతంత్ర్యమవసరము. నిజమైన స్వాతంత్ర్యమనగా జాతి, మత, వర్ణవివక్షతలులేక ప్రతి పురుషునికి స్త్రీలకి, బీదలకు ధనికులకు, చిరకాలము యితరులచే పీడింపబడి అధఃపతితులైయున్నవారికి స్వాతంత్ర్యమని యర్థము. మానవజాతి, మానవవిజ్ఞానమునందు యెట్టి ఉత్కృష్టోత్తమ లక్షణములు గలవో వాటితో మనము మన మెదుర్కొనవలసియున్న సమస్యల నెదుర్కొను నప్పుడే యిట్టి స్వాతంత్ర్యమును మనము సాధింపగలము. అప్పుడే మీకు నిర్ణయింపబడిన విధులను మీరు నెరవేర్చగలరు.

స్వతంత్ర భారత శక్తి అప్రతిహతం

(1 వ పేజీ తరువాయి)

తో గూడా సహకారం చేయగలిగే మంచి స్థితిలో మనమున్నాం. భారతదేశం యితరులకు తీసిపోదు. అమెరికా పారిశ్రామిక సాధనసంపత్తిని దృష్టిలో పెట్టుకొని చూచినా భారతదేశం బలమైనస్థితిలోనే ఉందని చెప్పవచ్చు. నేడు తన యెదుర్కొనలసిన వివిధసమస్యల పరిష్కారములంగా, నేడు అమెరికా భారతదేశంతో సహకార వైఖరిలో మెలగవలసిన అవసరం ఉంది. మన యీ పోరాటలో కీర్ణకాలం అగమలం. ఒకవేళ మనం అగలేకపోయిన మనం సహాయపడేవారు చాలా మంది ఉన్నారు. ఈ విషయంలో ఇంగ్లాండు చరిత్రయాన్ని మనం తీసుకొంటాం, కాని నేనిలా అనడానికి నా దేశీయులు చాలా మంది అంగీకరించరు. దానికి కారణం, యిన్ని సంవత్సరాలుగా, ఉభయ దేశాల మధ్య సాగుతున్న పరస్పర ద్వేషము, తత్ఫలితమయిన సంఘర్షణ, గతాన్ని విస్మరించి, భవిష్యత్తువైపే, మన దృష్టిని కేంద్రీకరింపదేం స్థిరకారించనట్లయితే, ప్రజాహృదయాలలో ఉన్న యీద్వేషభావం అచిరకాలంలోనే సమసిపోగలదు."

పండిట్‌జీ తన 90 నిముషముల ఉపన్యాసాన్ని ముగిస్తూ బ్రిటిషు, ఇండియన్ వర్గాలతో వాణిజ్య సాంకర్యములకు ప్రాతిపదికం నహిస్తున్న యీ అసోసియేటెడ్ చాంబర్సు వార్షిక సమావేశంలో నేను తాత్కాలిక భారతప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యసించుటంతో, ఇప్పటి 25 సంవత్సరాలనుండి సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న ఆచారం భగ్నమైపోయింది. గత 25 సంవత్సరాల నుంచి 1925, 29 లలో తప్ప భారత ప్రభుత్వాధినేతగా, వైస్రాయియే యీ వార్షిక సమావేశంలో ఉపన్యసించడం పరిపాటైంది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని, శాంతి, రాజకీయ పరిస్థితుల గురించి ప్రముఖ ప్రకటనలను వైస్రాయి చేసుండేవాడు.

భారతదేశంలో బ్రిటిషు వాణిజ్య సంస్థలకు ప్రధానమైన యీ వాణిజ్య సంఘం 1920 లో స్థాపించబడింది. ఈ సంఘ వార్షిక సమావేశంలో, భారతీయులు ఉపన్యసించడానికి యిదే ప్రథమ పర్యాయం.

అజిర్బైయిజాన్ స్థితి

(1 వ పేజీ తరువాయి)

పేరేమీ చెయడానికి యిది తగినదిగాదని, సమష్టిరాజ్య సమితి, సమస్యా గూడా భావిస్తున్నయి కాని, దక్షిణతో బెదిరింపులు, పరిష్యా 'షా'ప సోవియట్ రాయబార వర్గం చేస్తునేవుంది. కాని యీ అజర్‌బయిజాన్ సదనం తన గౌరవానికి తీవ్రలోపమని రష్యాభావిస్తుందేమో ప్రస్తుతం యేమీ చెప్పలేము. పరిస్థితైన్నాలు సరిహద్దు సమాంతంలో తీవ్ర ప్రతిఘటన నెదుర్కొనవచ్చు. 1921ఒడంబడికే నసుసరించి, తన సరిహద్దు ప్రాంతాలలో ఉపద్రవం కలిగించే విదేశపైన్యాలు సరిహద్దులో ప్రవేశిస్తే, తనకు సరిహద్దు దాటి వాటిని తరిమివేసే నిమిత్తం సోవియట్ సైన్యాలు, సరిహద్దు దాటి లోపల ప్రవేశించవచ్చు.

స్మట్సుకు మరొక పరాజయం

నైరృతి ఆఫ్రికా విషయమై సమష్టిరాజ్యసమితి తీర్పు

ఫ్లషింగ్ మెడోస్ (న్యూయార్కు), డిశంబరు 15: నైరృతి ఆఫ్రికాలోని కొంతభాగాన్ని దక్షిణాఫ్రికా యూనియన్ చేర్చుకోడానికి అనుమతించాలని కోరుతూ దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వ ప్రధాని జనరల్ స్మట్సు చేసిన ప్రతిపాదనను, సమష్టిరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నిరాకరించబడింది. దక్షిణాఫ్రికా కోరిన హక్కును త్రోసిపుచ్చుతూ, నైరృతి ఆఫ్రికా ప్రాంతాలను, అంతర్జాతీయ ధర్మకర్తృత్వ పరిపాలన క్రిందకు తీసుకొనిరావాలని శిఫారసుచేస్తూ, ఇండియా, పోలండు, ఆమెరికా దేశాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానాన్ని నేడు సమష్టిరాజ్యసమితి ఆమోదించింది. ఈ ప్రతిపాదనకు, అనుకూలంగా 36 మంది ఓటు చేశారు. తొమ్మిదిమంది గైరుహాజరు.

కృష్ణమీనన్ ప్రసంగం

తీర్మానాన్ని బలపరుస్తూ ఇండియా ప్రతినిధి కృష్ణమీనన్ యిలా ప్రసంగించాడు. "యునైటెడ్ స్టేట్సు కె. తీర్మాన ప్రాతిపదికట్లు తమకేమీ ఆభ్యంతరం లేదని ప్రకటిస్తూ ఓటింగులో పాల్గొనకుండా ఉన్న గ్రేటు బ్రిటనుకు మనఅభినందనాలు. తీర్మానాన్ని తిరస్కరించడంలో, యికుకులకొటువంటి హక్కుందో, ఇండియాకు గూడా అటువంటి హక్కే ఉందని మేముతోరాము."

ఈ తీర్మానాన్ని ప్రతిఘటించడానికి గల కారణాన్ని వివరిస్తూ బ్రిటిషు ప్రతినిధి ఐవర్ జాకబ్ యిలా అన్నాడు.

"స్వయం పరిపాలిత ప్రాంతాలు గాని వాటిని, యీ తీర్మానం అపార్థం చేసుకొంటే ఇప్పుడు తయారుఅయిన యీ తీర్మానం అవకతవకగా ఉంది"

నైరృతి ఆఫ్రికా

సమష్టి రాజ్యాంగ సమితిలో యింత తీవ్ర వివాదానికి గురియై ప్రపంచదృష్టి తనపై కేంద్రీకరింపజేసి, యీ నైరృతి ఆఫ్రికా, దక్షిణాఫ్రికా యూనియన్ ఈరాష్ట్రంగా ఉంది. దీని జైశాల్యం చదరపుమైళ్లు 317,725 చదరపుమైళ్లు. దీని జనాభా బాదాపు 8 లక్షల 60 వేలు. యుద్ధానికి పూర్వం యిది జర్మనీకి చెందిన భూభాగం. ప్రస్తుతము దక్షిణాఫ్రికా ప్రభుత్వమే మాండేటరీ పద్ధతిక్రింద దీనిని పరిపాలిస్తోంది.

ప్రత్యేక తమిళరాష్ట్రం

చెన్నపురి, డిసెంబరు 15: తమిళరచయితల ద్వితీయసమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రఖ్యాత తమిళ కవీంద్రుడు రామలింగంపిళ్లై (నమక్కాల్) ప్రత్యేక తమిళరాష్ట్రం స్థాపించబడాలి అన్నాడు.

చరిత్ర ననుసరించి ఒప్పదము తమిళరాష్ట్రం అంటే ఉత్తరాన తిరుపతి మొదలు దక్షిణాన కన్యాకుమారి అగ్రంవరకూ ఇక్కడక్కడా సముద్రంతో వుండేది. కాని నేడు ఇది సరిగాదు. తమిళభాష అధిక సంఖ్యాకులచే ఉపయోగింపబడే ప్రాంతాలను చేర్చి తమిళ రాష్ట్రంగా ఏర్పరచాలి అని కవీంద్రుడు చెప్పాడు.

తమిళరాష్ట్రం ఏర్పడినప్పటికీ తమిళులంతా సుఖ్యంగా తాము భారతీయులనే విషయాన్ని మరచిపోవడనీ, తమిళేతరులపై అసహనం వహించరాదనీ గూడా అతడన్నాడు.

మద్రాసు వస్త్రపరిశ్రమ

కేంద్ర ప్రభుత్వ వైఖరి

మద్రాసు, డిసెంబరు 16: పుత్ర విజయం సందర్భములో కేంద్రప్రభుత్వ విద్యాశాఖా సభ్యుడు శ్రీ పి. రాజగోపాలాచారిగారు ఇక్కడకుదగా స్థానిక ఆంధ్ర ప్రముఖ వ్యాపారస్థులొకడు మద్రాసు ప్రభుత్వ వస్త్రపరిశ్రమ విషయమై కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటని ప్రశ్నిస్తే, ఈ రాష్ట్రానికి లోగడ నిర్ణయించిన మరకదుప్పటి మిల్లు యజమానులకు ఇచ్చివేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ రాష్ట్రప్రభుత్వ విభాగాన్ని తాత్కాలిక ప్రభుత్వం ఆమోదించలేదని చెప్పినట్లు తెలుస్తున్నది.

మరో సంవత్సరం లోపున ఈ రాజధానిలో 25 కొత్తమిల్లులు, వస్త్ర మిల్లులు నాగలదనీ, రాష్ట్ర మంత్రిత్వ వస్త్ర విభాగం సఫలం కావడం ఈ వ్యాపారస్థులు తెలియజేశారు. పండిట్ నెహ్రూ గాంధీజీని కలుసుకోబోవడం ఈసమ

గవర్నమెంటు ఆఫ్ ఇండియా

డిస్పోజల్సు

అమెరికన్ ఆర్మీసర్ప్లస్ స్టోరులు

అమ్మకముల ప్రకటన

స్పోర్ట్సు గీర్.....క్యాటలాగు నెం. C/US/TEN/51 వెల రూ. 1/-

మిస్‌లేనియస్ టెయిలరింగ్ & డెకరేటింగ్ స్టోర్స్ క్యాటలాగు నెం. C/US/TEN/14 వెల రూ. 1/-

సైంటిఫిక్ సామానులు - ఫోటోగ్రాఫిక్.....క్యాటలాగు నెం. C/US/TEN/13 వెల రూ. 1/-

దిగువవారినుండి క్యాటలాగులు దొరకును.

1. డైరెక్టరేట్ ఆఫ్ యునైటెడ్ స్టేట్సు ట్రాన్సుఫర్సు
   6, ఎస్‌ప్లనేడ్ ఈస్టు, కలకత్తా.
2. రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు)
   కలకత్తా-ఇన్‌ఫర్మేషన్ ఆఫీసరు, 4, ఎస్‌ప్లనేడ్ ఈస్టు.
   బొంబాయి-మర్చంట్సైల్ ఛేంబర్సు, గ్రాహమ్‌రోడు, వెల్లార్డు ఎస్టేట్సు.
   లాహోరు-జి. పి. ఓ. స్క్వేర్, మాల్.
   కాన్పూరు-15/159 సివిల్ లైన్సు.
3. డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు)
   కరాచీ -వారియావా బిల్డింగు, మాక్‌లియోడ్ రోడు.
   మద్రాసు-యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్‌ప్లనేడ్.

ప్రతి కేటలాగులోను టెండరుఫారముతోపాటు, టెండరుచేయుటకు సంబంధించిన పూర్తి వివరములుగూడ కలవు.

పై క్యాటలాగులకు సంబంధించి టెండరులు పంపవలసిన కట్టగడపటి తేది 11-1-1947.

దిగువవారి రాబోవు ప్రకటనకై వేచియుండుడు:

డైరెక్టరేట్ ఆఫ్ యునైటెడ్ స్టేట్సు ట్రాన్సుఫర్సు

6, ఎస్‌ప్లనేడ్ ఈస్టు, కలకత్తా.

గుఱ్ఱం మార్కు

అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది

అహ్మదాంజనీ డిపో,
పో. బా. నెం. 654, — గాయకిటు, మద్రాసు

తలపైని చర్మపు పొరలు?

దెన్నూ తలపవద్దు!



సరస్సుంపకి నిగనిగలాడు కేశబంధము నుండి యొక పాయను కనుబొమల మీదుగా చీలదీస్తూ "తల చర్మపు జబ్బులా? అంటే అని ఎలా ఊంటాయ్. ఇంత వరకు నేను తలచర్మపు జబ్బన్నది యెఱుగనే యెఱుగను. బాకుసుమము వల్ల నాకాబాధ తప్పింది కాబోలు. ఔను, నేను నా చిన్నప్పటి నుండియు మా అమ్మ చెప్పినట్లు గానే, దానిని వాడుచున్నాను." అని అంటుంది.



సి.కె.సి.కె. అండ్ కంపెనీ లిమిటెడ్, జబకుసుమ్ హౌస్, కలకత్తా

TGJ/546.

పొట్టి శ్రీరాములుగారి ఉపవాస సమాప్తి

నెల్లూరుకు బి. ఎస్. మూర్తి గారి ఆగమనము

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 14: మద్రాసు ప్రభుత్వ పార్లమెంటరీ కార్యదర్శి యగు శ్రీ బి. యస్. మూర్తి గారు నేడు మధ్యాహ్నం నెల్లూరుకు విచ్చేసిరి. హరిజనుల అలయప్రవేశముకొరకై ఇక్కడ నిరశనదీక్షవహించిన పొట్టి శ్రీరాములు గారితో మాట్లాడుటకై వచ్చిరి. హరిజనుల ఆలయ ప్రవేశమునకు వీలైనంతత్వరలో ఏర్పాట్లుచేయుటకొరకై మద్రాసు ప్రభుత్వమువారు అందుకుతగిన శాసన సవరణ నొకదానిని అమలులోనికితీసుకొని రాదలచి యున్నారని పొట్టి శ్రీరాములుగారికి బి. యస్. మూర్తిగారు తెలియజేసి ఉపవాస దీక్షను విరమింపవలసినదిగా కోరిరి.

నేటి సాయంకాలం శ్రీరాములుగారు తమ నిరశన దీక్షను విరమించి ఫలరసమును స్వీకరించిరి.

ఇచటి హరిజనసేవ సంఘాధ్యక్షులు బొమ్మ శేషారెడ్డిగారును కార్యదర్శులగు కే. చిన్నయ్యగారును జేబరుబోర్డు కార్యదర్శియగు బి. లక్ష్మయ్యగారును కోకర ఆదిశేషయ్యగారును, గండవరపు హనుమారెడ్డిగారును తదితరులును హాజరైరి.

హరిజనాలయ ప్రవేశమునకు మద్రాసుప్రభుత్వ ప్రయత్నం

బి. యస్. మూర్తిగారు మా ప్రత్యేక విలేఖరితో యిలాచెప్పారు.

విశేషశాలహరణములేకుండా హిందూ దేవాలయములన్నింటిలోనికి హరిజనులకు ప్రవేశమును కలగజేయవలెనని మద్రాసు ప్రభుత్వము చాలా ఆతురతతో నున్నది.

సవర్ణహిందువులతో సమానప్రతిపత్తిని హరిజనులకు కలుగజేయుటకు కూడా మద్రాసు ప్రభుత్వము శ్రద్ధవహించియున్నది. ఇందుకొరకై ప్రభుత్వమువారు కొన్నిచర్యలను వచ్చించుటకు సంకోచించరు.

పొట్టి శ్రీరాములుగారు నవంబరు 27 తేదీని తమ ఉపవాసదీక్షను ప్రారంభించి యుండిరి. నేడు డిసెంబరు 14 వ తేదీ విరమించిరి.

చిత్తూరుజిల్లా మోటారువర్కర్ల సమ్మె విరమణ

మదనపల్లి, డిసెంబరు 14: ఈరోజున ప్రారంభంకావలసిన చిత్తూరుజిల్లామోటారు వర్కర్ల సమ్మె, జిల్లాకలెక్టరుగారు కల్పించుకొని యజమానులకూ వర్కర్లకూ సంతృప్తికరమైన పరిష్కారం చేసినందున విరమించబడింది. జీతభత్యాలూ, సెలవు, బోనస్సు, ఇన్క్రిమెంటు విషయంలో ఉభయవర్గాలూ ఒడంబడికలు చేసుకొన్నారు.

ఉ. వి. జిల్లా కాంగ్రెస్ వాదుల సమైక్యత

చికాకోల్, డిసెంబరు 11: ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు వాదులు అంతర్విభేదాలను మాపుచేసుకొని కలిసిమెలిసి కాంగ్రెసు కార్యక్రమం నిర్వహించడానికి నిన్నను జరిగిన ఒక సమిష్టి సమావేశంలో నిశ్చయించారు. శ్రీ కప్పగంతుల సుబ్బారావుగారు ఈ సమావేశం ఏర్పరచారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీపురాన హరిహరరావుగారు మొదలైనవారు హాజరైనారు.

కలిగొట్లలో 30 ఇళ్లు పరశురామప్రీతి

శీతువరంతాలూకా కలిగొట్లగ్రామంలో ఈమధ్యను అగ్నిప్రమాదం సంభవించి నీదవాళ్ళని 30 ఇండ్లు పరశురామప్రీతి అయిపోయాయి. గ్రామాలలోని పెద్దలు సుమారు 4 బస్తాల బియ్యము, 350 రూపాయిలూ నష్టపడినవారికిచ్చారు.

ఎస్.ఎస్.ఎల్.సి. విద్యార్థుల సమ్మె

హిందూపురం, డిసెంబరు 9: స్థానిక మునిసిపల్ హైస్కూలు ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులందరు మూడురోజులుగ సమ్మెజేయుచున్నారు. తరగతులలో నున్న విద్యార్థులందరికీ ఇబ్బంది యివ్వకుండనే బోధన సమ్మెప్రారంభించిరి. హెడ్మాస్టరుగారు బాలుర తల్లితండ్రులకు విన్నవించుచు వారు తమ పిల్లలను స్కూలుకు పంపవలసిన చర్య వైకొనవలసునని నోటీసు నిచ్చిరి.

విద్యావిషయక ప్రదర్శనశాల

చెన్నపురి, డిసెంబరు 15: స్కూలు విద్యార్థుల ఉపయోగార్థం, చింతాద్రిపేట గోఖేల్ గ్రంథాలయంలో విద్యావిషయిక ప్రదర్శనశాల నొకదానిని స్థాపించాలని మద్రాసు కార్పొరేషన్ నిశ్చయించింది. ఇందుకు కార్పొరేషన్ 10,000 రూపాయలు గ్రాంటుచేసింది.

ఏలూరు కమ్యూనిస్టులపై 144 వ సెక్షన్

సమ్మెలు ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణ

ఏలూరు, డిసెంబరు 11: నిన్నటినుండి ఒక నెలరోజులవరకూ, ఏలూరులోనూ, చుట్టుప్రక్కల 10 మైళ్లలోనూ, కమ్యూనిస్టుపార్టీవారుగాని, వారి సానుభూతిపరులుగాని, ఏ విధమైన ఊరేగింపులు, సభలు, రహస్యసమావేశములు, పికెటింగులు, సమ్మెలు ప్రోత్సహించు పనులూ చేయరాదని, 144 వ సెక్షను క్రింద నిషేధిస్తూ ప. గో. జిల్లా మేజస్ట్రేటుగారు నిన్న ఉత్తరువులు ప్రకటించారు.

ఈ ఉత్తరువుల నస్యక్తికరంగా శ్రీయుతులు గారపాటి సత్యనారాయణ, సర్రా ఆంజనేయులు, కుమ్మర కోటేశ్వరరావు, రంభా వెంకటప్పయ్య, పూడి అప్పలస్వామి, కోయ బాపిరాజు, నడుపు రాములు, అన్నె వెంకటేశ్వరరావు, ఆత్కులూరి పర్వేశ్వరరావు, మధ్యాహ్నపు హనుమంతరావు, తాడి అప్పలస్వామి, బరిసెట్టి అప్పారావు, ఆసుల సుబ్బారావు, దండుపాటి నూజివీళ్ళ రావు, ప్రేరేప మృత్యుంజయుడు, ఉద్దరాజు రామం, గారపాటి రామశాస్త్రి, కొక్కరాల పూర్ణచంద్రరావు, కట్నేని కృష్ణమూర్తి, చుండూరి సుబ్బారావు, ఎస్. కే. వి. కృష్ణావతారం మరి 24 గురు, మొత్తం 45 మందిమీద అనులంచేశారు.

ఈ విధంగా ఉత్తరవు లిచ్చేటప్పుడు కారణాలు వివరిస్తూ వీరున్నూ, యితర కమ్యూనిస్టులున్నూ ఏలూరులోని కార్మికులందరిలో అశాంతి రెచ్చగొట్టి, సమ్మెలు వ్యాపింపచేస్తున్నారనీ, పాకీపనివాండ్లు మళ్లీ సమ్మెచేస్తామని నోటీసిచ్చినది వారి చర్యలవలననేననీ, వారీ విధంగా ప్రజాజీవితాన్ని స్తంభింపజేసేందుకు ప్రయత్నిస్తున్నారనీ, వారు వర్గవిద్వేషం, దౌర్జన్యం పురికొల్పడంవల్ల ఈ నెల 6 వ తేదీని దౌర్జన్యం చెలరేగడం, అందు ముగ్గురు పోలీసువారు గాయపడడం జరిగిందనీ ఆరోపించారు. (స్వ. వి.)

కమ్యూనిస్టులపై జావిరాను చర్యలు

ఏలూరు, డిసెంబరు 11: స్థానికకమ్యూనిస్టు ప్రముఖులైన శ్రీయుతులు గారపాటి సత్యనారాయణ, రంభా వెంకటప్పయ్య, సర్రా ఆంజనేయులు, కుమ్మర కోటేశ్వరరావు, ఆసుల సుబ్బారావుగార్ల దగ్గర నుంచి మరి 30 మంది తోళ్లషాపు పనివారిదగ్గరనుంచీ శాంతికి భంగకరంగా ప్రవర్తించనుని 107 సెక్షను క్రింద జామీను తీసికోవలసినదిగా, స్థానిక పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు సబుడివిజనల్ మేజస్ట్రేటుగారి యెదుట చార్జీ బాకీలు చేశారు. అందులో పైవ్యక్తులు నలుబది 29, 30 తే. లోనూ డిసెంబరు 3 తే. తోళ్ళషాపులలో పని చేయుచున్న కార్మికులను ఆటంకపర్చి ఎదిరించినారనీ పైవారిలో మొదటి యిద్దరు ప్రోత్సహించారనీ, డిసెంబరు 6 రాత్రి సుమారు 300 మంది తోళ్ల షాపు కార్మికులు స్త్రీలు సహా కర్రలతోనూ, బరిసెలతోనూ, నూర్ మహమ్మద్ టానరీపైన, అచ్చటి కహూలా యిస్తున్న పోలీసుగార్డుపైన దాడిచేశారనీ అందుల్ల 3 పోలీసులకు దెబ్బలు తగిలాయనీ నేరాలు ఆరోపింపబడినవి. స్వ. వి.

వెనుటారుపనివారల సమ్మె వాయిదా

ఈనెల 12 వ తేదీనుండి సమ్మెచేస్తామని, ఏలూరు మోటారుపరివాంధ్ర సంఘంవారు యిచ్చిన నోటీసు సందర్భంలో, నిన్న సాయంకాలం జిల్లా సూపరింటెండెంటుగారి సమక్షంలో, యూనియన్ ప్రతినిధులు, బస్సునడిపేను జయమాల సమావేశం జరిగింది. సమావేశంలో లేబర్ కన్సిలియేషన్ ఆఫీసరుగారు యజమానులు ఒడంబడికను అమలుపర్చుటకు అంగీకరించే విషయమై ప్రశ్నించినమీదట, ఎట్టి సమాధానం కుదరనందున, ఈ తగాదాను కోరు "గ్రేడ్ డిస్పూట్సు" క్రింద లేబర్ కమిషనర్‌గారికి తెలియపరుస్తామనీ, పాత యిరుపక్షాల నోక్యం కల్గించునని పరిష్కారం చేసేనిమిత్తం వ్యవధి అవసరం కనుక, సమ్మె 15 రోజులు అనగా 27-12-46 తేదివరకూ వాయిదా వేయవలసిందనీ యూనియన్ వారిని కోరారు. ఈలోగా యజమానులు వర్కర్లను ఏవిధమైన బాధలను, బర్తరఫులను లోనుచేయరని, వారిచేత హామీతీసుకున్నారు.

శ్రీ చిత్తూరి ధర్మరాజుగారి అధ్యక్షతను జరిగిన యూనియన్ జనరల్ సమావేశంలో, కన్సిలియేషన్ ఆఫీసరుగారు కోరినరీతిని వాయిదా వేయడానికి అంగీకరించారు. (స్వ. వి.)

ఉద్యోగుల బదిలీ

శ్రీ. వెంకట్రామయ్యగారు తూర్పుగోదావరికి బా. పా., సి. పాపారావుగారు గుంటూరు స్కూళ్ళకి, డిస్ట్రిక్టు లకు మార్చబడిరి.

నైజాము రాష్ట్రంలో కమ్యూనిస్టు చర్యలు

అణచివేయబడునని నైజాము ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, (నైజాం) డిసెంబరు 14: నైజాము ప్రభుత్వము యీ క్రింది రీతిగా ఒక ప్రకటన చేసినది.

కమ్యూనిస్టు పార్టీవారు తమకు తామే అధికారం వహించి ప్రభుత్వాధికారమును సాగించేయెడల నైజాము ప్రభుత్వము కఠినమైన చర్యలను అవలంభింపవలసి వచ్చునని హెచ్చరిక చేయడమైనది. నైజాం రాష్ట్రంలో ముఖ్యంగా నల్గొండ జిల్లాలోని కమ్యూనిస్టుల చర్యల నన్నింటిని నైజాం ప్రభుత్వము కొంతికాలము నుండియు గమనించుచునే యున్నది. జనగాన్ భోనగిరి సూర్యపేట తాలూకాలలోని రైతులకు నైజాం ప్రభుత్వము యెడల విద్వేషమును పురికొల్పుటకు కమ్యూనిస్టులు చాలా ప్రయత్నములు చేయుచున్నారు. పోలీసుల మీదను ఇతర ప్రభుత్వోద్యోగుల మీదను, ద్వేషమును ధిక్కారభావమును ప్రజలలో పురికొల్పునటువంటి ఉపన్యాసములు కమ్యూనిస్టు పార్టీవారు ఏర్పాటు చేసిన సభలలో యివ్వబడెను. ప్రజలలోనే వివిధశాఖలవారికి పరస్పర ద్వేషములు కూడా పురికొల్పబడెను. అనేక ప్రాంతాలలో కమ్యూనిస్టు సంఘములు ఏర్పాటు చేయబడెను. ఈ కమ్యూనిస్టు సంఘములలో చేరవలసినదిగా రైతులను బలవంతము చేయుచున్నారు. అలా చేరనివారిని బెదరిస్తున్నారు. ఈవిధ వోద్యమము మూలంగా న్యాయచట్టములను ధిక్కరించవలెనే, ధోరణిగల్గి తులలో ప్రజలి గ్రామములలో అశాంతి ఏర్పడుచున్నది. పోలీసు అధికారుల యెడలను, తదితర ఉద్యోగుల యెడలను ధిక్కార పూరిత ప్రజాప్రదర్శనములు జరుపబడెను: ఈ కమ్యూనిస్టులు ప్రత్యేకంగా పైజెప్పిన ప్రభుత్వోద్యోగులమీదనే ధ్వజమెత్తిరి. న్యాయచట్టములను నిర్లక్ష్యముచేయుటకు కొన్ని ప్రయత్నములు చేయబడెను. కొన్ని ప్రాంతాలలో గ్రామ పెత్తనదారులను అనగా దేశముఖులను బహిష్కరించారు. మరి కొన్ని గ్రామాలలో పంటలను వసూళ్లు జరుగకుండా, ఆటకములు కల్పింపబడెను. కొన్ని ఊళ్లలో కమ్యూనిస్టులు ఆయుధాలతో పోలీసులపై దౌర్జన్యములు చేసిరి. ఇద్దరు పోలీసు ఆఫీసర్లను, కొందరు గ్రామోద్యోగులను చంపిరి. అందువల్ల ఆ ప్రాంతాలలో యీ తిరుగుబాట్లను అణచివేసి, శాంతి భద్రతలను నెలకొల్పుటకై నైజాం ప్రభుత్వమువారొక బటాలమును పంపిరి. నిజాం ప్రభుత్వోద్యోగి ఎవరైనను రాజ్యశాంతికాంక్ష చలాయించినట్లయితే, అట్టి విషయమును ప్రజలు తత్సంబంధాధికారులకు విన్నవించుకొనవచ్చునని తెలియజేయుచున్నాము.

గ్రామోద్యోగుల శిక్షణాలయ వార్షికోత్సవం

గుడివాడ, డిసెంబరు 10: శ్రీ బొడ్డపాటి పూర్ణసుందరరావు పంతులుగారు నడుపుచున్న సుందరం గ్రామోద్యోగుల శిక్షణాలయ 23-వ వార్షికోత్సవం ఈ మధ్యను డిప్యూటి కలెక్టరు శ్రీ కె. సూర్యారావు పాయుడుగారి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షుడు ఇటువంటి శిక్షణాలయాల అవశ్యకతను నొక్కి వక్కాణించారు. సుందరరావుగారి కృషిని ప్రశంసించారు. సబ్ ఇన్‌స్పెక్టరుగారు మద్యం దుకాణం బ్లాక్ మార్కెటును నిర్మూలించేందుకు గ్రామోద్యోగుల సహాయం అవసరమన్నారు. ఇంతవరకూ ఈ శిక్షణాలయములో 3,782 మంది ఉత్తీర్ణులయారు.

వ్యవసాయశాఖా మంత్రి ఆంధ్రదేశ పర్యటన

చెన్నపురి, డిసెంబరు 18: మద్రాసు వ్యవసాయ శాఖామంత్రి డిసెంబరు 24 న చెన్నపురిలో బయలుదేరి విజయనగరం వెడతారు. అరకులోయ, డోడుమా జలపాతం, జమ్మూరు, మల్కనగిరి, భద్రాచలం, పోలవరం, నిడదవోలు సందర్శించి జనవరి 3 వ తేదీకి తిరిగి చెన్నపురి చేరుతారు.

మంత్రి భక్తవత్సలంగారు 17-22 తేదీల చిత్తూరుజిల్లా సంచారం గ్రామాలంకరణ చేయనేరి.

సర్కారయిరాష్ట్రానికి 1946-47 సం॥ కి 70000 టన్నులప్రత్యేకించిరి.

మదనపల్లి శిక్షణాలయం అచటి పట్టణదినోత్సవం ఫిబ్రవరి 10 తేదీన జరుగును.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే మైంటేనెన్సు అండ్ వైడ్ నెం. 93 లో 135-వ పుట చేరా 1 లోని క్లాజు (E) (ii) నందు తెలిపిన సీజను టిక్కెట్లు డిపాజిట్ స్కీములు 1947 జనవరి 1-వ తేదీనుండి పరిరంపబడును. ఈ పరిణామ ప్రకారము, డిపాజిటు మొత్తము, ప్రస్తుతము టిక్కెట్ల తరగతి ననుసరించి కాకుండ, ఇరవండి సీజను టిక్కెట్టు విలువనుబట్టి మారును.

పరిరంపబడిన స్కీములు యీ దిగువ తెలుపబడినవి.

సీజను టిక్కెట్టు చార్జి.						డిపాజిటు మొత్తము.
రు.			రు.			రు.
10	వరకు	...	రు.		...	1
10	మించి	...	20	వరకు	...	2
20	,,	...	30	,,	...	3
30	,,	...	40	,,	...	4
40	,,	...	50	,,	...	5
50	,,	...	60	,,	...	6
60	,,	...	70	,,	...	7
70	,,	...	80	,,	...	8
80	,,	...	90	,,	...	9
90	,,	...	100	,,	...	10
100	,,	...	110	,,	...	11

1947 జనవరి 1-వ తేదీనాడుగాని తరువాతగాని అనుమతింపబడిన వ్యవధికి లోపుగా రెన్యూ చేయబడిన సీజన్ టిక్కెట్ల విషయములో, టిక్కెట్టు రెన్యూయల్ చేసిన తరుణమందు, పాత డిపాజిటు, క్రొత్త డిపాజిటు క్రింద జమకట్టకొనబడును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు.

ఆంధ్ర రహట్

60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును



బలిష్టమైన పనిముట్లు! హెచ్చు మన్నిక!

చక్కనిపనితనము! ఖర్చులేని నడక!! పరపమైన ధర!!!

జరీబు వ్యవసాయదారులకు వారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును ఇంతలోతు బావులలోనుంచి యైనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా అనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెడ్లుగాని, దున్నపోతులుగాని పని చేయుటవల్ల మూడు మోటల నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను నడుపుటకు ప్రతిరోజు కిరవనాయిలు లూబ్రికేటింగు ఆయిల్ మొదలగు ఇతరఖర్చులు ఏమియున్నవి. పామానులు యావత్తు బలిష్టమైన స్టీలు యాంగ్లర్సులోను, పాస్టింగులోను తయారుచేయబడినవి. కాలక్రమేణ పేరుబర్చుటలు అవసరము. అంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడినది. 1½, 2, 3, 4 గాలనుం బొక్కెనిలు కాని లోతునుబట్టి యియ్యబడును. నాలుగుజతలు ఎద్దులతో తోడు నాలుగుమోటల నీళ్ల రెండు మడ్డుల లోనే వచ్చును.

మాన్యుఫాక్చరర్సు:

వైమెందు మెషీనరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.

ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగు కంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.

జి. సుబ్బరాజు, మేనేజరు, వై. ఎం. సి. సన్సు, పాతబస్టాండు, బెజవాడ.



GOVERNMENT OF INDIA

DISPOSALS

(SECTION MS OF 3rd CATALOGUE)

Following types of stores are available for sale:

Stationery Stores: Paper and Paper Products.

Drugs and Chemicals: Drugs; Biological Reagents; etc.

Dressing and Bandages.

Surgical and Dental Instruments: Anaesthetic Equipment; Ear, Nose and Throat Equipment; Orthopaedic Equipment; Ligatures; Nursing Appliances; Dispensary Appliances; Anti-malarial Equipment; Opthalmic Equipment; Gynaecological Equipment; Veterinary Instruments and Appliances; Other instruments including Hypodermic Syringes, Suture Needles, etc.

Other Medical and Veterinary Stores.

Amenity Stores.

Other Miscellaneous Stores: Glass Sheet and Holloware excluding bottles; Certain types of Rubber and Rubberised Goods.

Full details giving description and condition of stores, quantity, location, etc. and the method of tendering are contained in Section MS of the Third Catalogue which is available at Rs. 1 on or about 16th December, 1946, from the addresses given below:

A. Regional Commissioner (Disposals) at

BOMBAY - Mercantile Chambers, Graham Road, Ballard Estate.

CALCUTTA - 6, Esplanade East.

LAHORE - G. P. O. Square, The Mall.

CAWNPORE-15/159, Civil Lines.

B. Dy. Regional Commissioner (Disposals) at

KARACHI - Variawa Building, McLeod Road.

MADRAS - United India Life Building, Esplanade.

C. All important Chambers of Commerce and Trade Associations.

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order.

NOTE: Watch for further announcement regarding Section MS of Fourth Catalogue which will contain a further list of stores available for disposal.

AG167

ISSUED BY THE DIRECTORATE GENERAL OF DISPOSALS. DEPARTMENT OF INDUSTRIES & SUPPLIES, NEW DELHI.

ఎస్. ఎస్. జలగోపాల్ మదరాసునుండి పెనాంగుకు

పై స్టీమరు ఈ రేవునుండి 1946 డిశంబరు 31-వ తేదీగాని ఆ ప్రాంతములో గాని బయలుదేరును.

పెనాంగుకు వెళ్ళదలచిన ప్రయాణీకులు, ఇండియా గవర్నమెంటువారిచే జారీ చేయబడిన ప్రయారిటీ సర్టిఫికెట్లను, పర్మిట్లను యిచ్చుటకు అధికారము పొందిన ఆఫీసరులనుండి యెంట్రి పర్మిట్లను కలిగియుండవలెను. ఇండియన్ నేవనాలిటివారి వివరములో మద్రాసు, 73, పూనమల్లి హైరోడునందలి ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్సు వారిచే జారీచేయబడిన సర్టిఫికెట్లను కలిగియున్నను అభ్యంతరము లేదు. 1946-వ సం॥ సెప్టెంబరు 14-వ తేదీ ఇండియా గవర్నమెంటువారి సర్క్యులరు ప్రకారము, స్పోటక మనకుగాను టీకాలు వేయించుకున్నట్లు స్టాండర్డు ఫారములలో సర్టిఫికెట్లను గూడ పొందియుండవలెను. ఈ సర్టిఫికెట్ల స్టీమరుయేజంట్లద్ద దొరకును.

ప్యాసేజి ఛార్జీలు

1-వ తరగతి	రు. 382/-	భోజనముతో.
2-వ తరగతి	రు. 254/-	,,
డెక్ తరగతి	రు. 52/-	,,

పంటనీ సిండియా యేజంట్లయిన దిసువవారిపద్ద బుకింగు చేసికొనుడు.

మెసర్సు. కె. పి. వి. మేక్ మహమ్మద్ కాదర్ అండు కంపెనీ
109, అంగప్పనాయకన్ వీధి, జార్జిటౌన్, మద్రాసు.

మరా:—త్రొక్కిడి లేకుండుటకుగాను ప్రయాణీకులు ముందుగానే టిక్కట్లు తీసికొనవలెనని కోరబడుచున్నారు. Easterns.

ఉచితము ఉచితము



ఆటోమటిక్ ఆరుగుళ్ల పిస్తోలు లైసెన్సు అవసరం లేదు.

నాటకాలు, సినీమాలకు, అపాయ సమయములో దొంగలను భయపెట్టటానికి మంచి వుపయోగకరము. ప్రేల్చినపుడు పొగ, మంటలు వచ్చును. నిజమైన రివాల్వరువలె వుంటుంది. సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (అలారం డిస్కు) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ అక్సిడైజ్డు నెం. 665 రు, రు 10/-అదనము రు 1/2/-బు. ప్రతిఆర్డరుతో రివాల్వరు సూసెబుడ్డి ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 7(2-112)

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A. P. M.) P B 61 (LAHORE)

సుకుమారమైన చర్మానికి యెక్కువ రక్షణ కావాలి

ప్రతి కోమలమైన శిశువు చర్మాన్ని కూటి కూర సబ్బు Cuticura Soap కాపాడును.

కూటి కూర సబ్బు

CUTICURA SOAP

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్
1, కౌన్సిల్ హౌస్ స్ట్రీటు, కలకత్తా.

మదరాసు బ్రాంచి: నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగు, 362, చైనా బజారురోడ్డు, ఎస్ప్లనేడ్ సబ్ ఆఫీసులు: బెంగుళూరు మరియు మధురై.

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన వెలిగ్లేవలన ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పరుగు, పండ్లు పుచ్చుట అను అనేకబాధలు పడుదురు. వీటి అన్నింటికికారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's milk of Magnesia వా) డవలసినదని డాక్టర్లుగట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న ఆమ్లము (Acid) కడుపులో అపాయకరమైన ఏవిధమగు వాయువును (Gas) కలుగనీయకుండా అన్ని వికారములను కట్టించివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా చేసులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించు మంచిమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెరుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లి యొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచిదుకాణములలోను కెమిస్టులవద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను దొరకగలదు. మంచి పానగల మాత్రలుకూడా దొరకును. ముఖ్యముగా గర్భిణీస్త్రీలకు యెక్కువ ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయి వికారములను కట్టించును. V-33.

EASTERNS 379.

"రాజ్యాంగ పరిషత్తు లక్ష్యప్రకటన తీర్మానం ప్రారంభ సమావేశంలో చర్చించకూడదు"

సంస్థానాల సంప్రతిపుల సంఘం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15: సంస్థానాల సంప్రతింపుల సంఘం (స్టేట్సు నెగోషియేటింగ్ కమిటీ) కార్యదర్శి అయిన మిర్ మక్బూల్ మహమ్మద్ గారు నేడు ప్రకటన విడుదల చేశారు:—

గౌర్వనీయులైన అనేక మూలసూత్రములతో కూడుకున్న ప్రధాన తీర్మానము మొదటి రాజ్యాంగ పరిషత్తు ప్రారంభ సమావేశంలోనే ప్రతిపాదింపబడినందుకు సంప్రతింపుల సంఘ సభ్యులయిన సర్ సుల్తాను అహ్మద్, సర్ సి. పి. రామస్వామి అయ్యరు, శ్రీ డి. కె. సేన్, సర్దార్ కె. యమ్. పణిక్కర్ గారలు చాలా చింతిస్తున్నారు. అనుత్పత్తిక్రమ ఉపక్రమంలో నూచించబడిన ప్రకారం, సంస్థానాల సంప్రతింపుల సంఘమునకున్నూ, బ్రిటిషు ఇండియా తాలూకు రాజ్యాంగ పరిషత్ సభ్యులు నియమించెడి సంప్రతింపుల సంఘములకున్నూ, రాయబారాలు జరగడమున్నూ, రాజ్యాంగ పరిషత్తులో సంస్థానాల ప్రతినిధులు చేరడమున్నూ ఇంకా జరగక పూర్వమే పరిషత్తు ఇటువంటి ప్రధాన తీర్మానం గురించి సూలోచన చేయడంగాని ఒక నిర్ణయానికి రావడంగాని ఏ మాత్రమూ భ్యాంకరమని మా అభిప్రాయం.

బ్రిటిషు ఇండియా అనిన్నీ, స్వదేశ సంస్థానములనిన్నీ స్వకపోలం పడుతున్న వివిధ ప్రదేశములనూ చేర్చి సర్వాధికార సమన్వితమైన ఒక స్వతంత్ర రిపబ్లికుగా ఏర్పాటు చేయవలెనని తీర్మానములో ప్రతిపాదిపబడినది. సర్వాధికార సమన్వితమైన ఆ స్వతంత్ర భారతదేశ ప్రభుత్వమున్నూ అందలి అంతర్భాగములున్నూ, నిర్వహించెడి అధికారము యావత్తూ ప్రజలనుండియే సంక్రమించగలదని కూడా ప్రకటింపబడినది. సర్వాంగీకృతమైన భవిష్యద్రాజ్యాంగమును తయారుచేయగలందుకై, తీర్మానములో పొందుపరచబడిన ఇటువంటి ప్రధాన విషయములన్నిటి గురించి సంస్థాన ప్రతినిధులతో సంప్రతించడం ఆవశ్యకమని వేరే చెప్పనక్కరలేదు. ఢిల్లీ నుంచి ఇటీవలనే వెళ్లిన, సర్ మిర్జా ఇస్మాయిల్, సర్ రామస్వామి మొదలియార్ గారలుకూడా ఈ ప్రకటనలో ఏకీభవిస్తున్నామని తెలియజేశారు.

సర్ సి. పి. రామస్వామి అయ్యర్ అభిప్రాయము

న్యూఢిల్లీ, డిసెంబరు 14: ప్రజాప్రతినిధి పరిషత్తులో పండితనెహ్రూ ప్రతిపాదించిపెట్టియు, ఇప్పుడు చర్చింపబడుచున్నట్టి తీర్మానము సమయముగాని సమయమున ప్రతిపాదింపబడెనని, రాజీ సుకరము చేయుటకు బదులు రాజీకి ఆటంకముగానుండునని చెప్పడం సర్ సి పి రామస్వామి అయ్యరుగారొక దీర్ఘప్రకటన గావించుచున్నారు.

సంస్థానములతో సహా భారతదేశమంతటికి బలీయమగు కేంద్రప్రభుత్వ మవసరమని, ఒక పాకిస్థానంగాని, లేక అనేక పాకిస్థానములుగాని హానికరమని, భారతదేశము తన ప్రభుత్వ స్వరూపమును తానే నిర్ణయించుకొను హక్కు కలిగియున్నదని, భవిష్యత్ భారతదేశ ప్రభుత్వములో సంస్థానములు చేరవలెనని సర్ రామస్వామి అయ్యర్ గారు ప్రారంభమున చెప్పుచున్నారు. పండిత నెహ్రూగారు రాజకీయమునకు పూర్తిగా ప్రాధాన్యము వెల్లడించెనని చెప్పుచు కొన్నిరక్షణలతో కూడిన రాజకీయమును వుండదగునని చాలమంది తలచుచున్నారను చున్నారు. ప్రజాప్రతినిధి పరిషత్తులో తమవాదము తెలుపు అవకాశము సంస్థానముల వారికి కలగక పూర్వమే ఈ విషయము పై చర్చించి, వోటుచేకొనుట అనుచితమనుచున్నారు.

సర్ స్టాఫర్డుక్రిప్సు స్పష్టీకరణము ననుసరించి సంస్థానములవారికిని బ్రిటిషు ఇండియా ప్రతినిధులకును చర్చజరుగు టవశ్యమై యున్నదని, అమాత్య రాయబారస్కీము నంగీకరించిన కాంగ్రెసువంటి వారు ప్రస్తుత రాజ్యాంగవిధానములు, ప్రభుత్వములు కల సంస్థానములను నిర్లక్ష్యభావముతో చూడ వీలులేదనుచున్నారు. సంస్థానముల భవిష్యత్ రాజ్యాంగవిధాన పెట్టెదిగానుండినను యిప్పుడు సంస్థానముల భాగ్యవిధానములు సంస్థానాధీశుల చేతను, వారి సలహాదారులచేతను నిర్ణయింపబడుచున్న సమయము మరవరాదని, బనప్పటికి స్వాతంత్ర్యశాసనమును సంస్థానములవారు అంగీకరించిరని చెప్పుచున్నారు. రాజ్యాంగనిర్మాణములో సంస్థానాధీశులు తోడ్పడుటకు అడ్డుగానుండు ప్రకటనలను సర్ రామస్వామిఅయ్యరు గారు తీవ్రముగా నిరసించుచున్నారు.

భవిష్యత్ భారత రాజ్యాంగములో సంస్థానములు ముఖ్యస్థాన మాక్రమించునని నెహ్రూగారు ప్రజాప్రతినిధి పరిషత్తు లక్ష్య నిర్ణయమునందు సంస్థానముల వారితోగూడ ఆలోచించు టవసరమను చున్నారు. సర్వస్వతంత్ర భారతప్రభుత్వాధికారము ప్రజలమూలమున లభించుచున్నదని పండితులు గానించిన ఉద్ఘాటన విషయమై ప్రస్తావించును, ఈసిద్ధాంతము నిరాక్షేపణీయమయినా, కాకపోయినా ఆ గ్లదేశములో పైతెలు ఈ సిద్ధాంతము సరిగా అమలుచేయబడినప్పుడు భారతి సంస్థానముల విషయమున యిం నిర్వివాదముగా నెంచుట అసాధ్యమనుచున్నారు.

రాజకీయవిషయమై పండిత నెహ్రూగారు చెప్పినమాటలు రాజీకి, రాయబారమునకు అనుకూలమైనవి కావని తలచుచున్నారు.

ప్రజాప్రతినిధి పరిషత్తులో ప్రాతినిధ్యము

"ప్రజాప్రతినిధి పరిషత్తులో పాల్గొనుటకు వారు సంస్థాన ప్రజలు మాత్రమే యగుట, సంస్థానాధీశులు కారని గూడ ఊహింపబడుచున్నది. సంస్థానాధీశులకు సంబంధించిన విషయములలో బ్రిటిషు ఇండియా వారు సంస్థానాధిపతులతో సంభాషింతురని, ప్రజాప్రతినిధి పరిషత్తులో చేరువారు మాత్రము సంస్థాన ప్రజాప్రతినిధులై యుందురని నీరు హదము. సంస్థానములలో బహుకొద్ది మాత్రమే శాసనసభలు లేదా ప్రజాప్రతినిధి సంస్థలు కలిగియున్నవను విషయమును వీరు మరచుచున్నటున్నది. ప్రస్తుత శాసనసభలచే నెన్నుకొనబడిన సంస్థాన ప్రజలు కొందరు సంస్థాన రాయబారవర్గములలో నుందురని కొన్ని పెద్ద సంస్థానము లిదివరకే తెలిపియున్నవి. కాని ప్రస్తుత పరిస్థితులలో కొన్ని సంస్థానముల పాలకులుగాని, వారి సలహాదారులుగాని ప్రజాప్రతినిధి పరిషత్తులో ప్రాతినిధ్యము వహింపక తప్పదు' అని అయ్యరుగారు చెబుచున్నారు.

వివాదగ్రస్తమైన విషయముల నన్నిటిని చర్చలవల్ల పరిష్కరించుకొనవలెనని మంత్రివర్గ రాయబార పథకము తెలిపెనని, ఒక పక్షమువారు యితరులకు శాసింతురని మంత్రివర్గమువా రెన్నడు ఊహించియుండలేదని అయ్యరుగారు రసుచున్నారు. 'ఈ ప్రకటన నెవ్వరైనను సవాలుచేసిన యెడల మేము సవాలు నంగీకరించెదము.' అని పండిత నెహ్రూగారు చెప్పుట సంఘర్షణను కోరి తెచ్చుట యగు ననుచున్నారు.

ఈ కారణములచేత యింత ముఖ్యమయిన తీర్మానమును సంస్థానములవారితో సంపూర్ణముగా చర్చించు వరకు ప్రజాప్రతినిధి పరిషత్తువారు ఆమోదింప గూడదని కోరుచున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 16:

వేరుసెనగ: (581 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్త రకం మెషిన్ (గేల్స్ టాప్సులోపల) వస్త వల బజారు వెల 87-0-0 నుండి 0-0.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనగలది.) 1-కి పక్కు రకం సాకులేదు. ఎక్సుపెల్లర్ (గేల్సుటాప్సులోపల) మదరాసు, 240-0-0 కంట్రోల్ ధర. టేకాయమూనె 38 పౌనులదబ్బా వ్యాపారంలేదు. ఆముదం మిల్ డితరి ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులగలది 280-0-0, చక్కెర ఉయ్యూరు, సామల్ కోట 65-10-6 కాపాస్పెటా 65-4-6.

బంగారు-వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు మదరాసు 1 కి ఎక్సుబజ్ మార్కెట్ 66-0-0 పెట్లాబంగారు తులం 101-0-0 నూనబంగారు 100 0-0 నీరు వెండి తులము 100 కి (గిడి) 142 0-0 తులం వెండి 1 కి 1-7-0.

నూలుధరలు

మధురమిల్సు—20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 12-1-0 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0, 60 నెం. బూడిదరంగు (5 పౌ) మొదటిరకం 18-4-0. 80 నెం, బూడిదరంగు (5 పౌ) 24-4-0. కోయంబుత్తూరుమిల్సు— 40 నెం తామరేసు (10 పౌ) 17-14-0.40 నెం. ఇతర రకాలు (10 పౌ) 17-14-0. 60 నెం కొత్తారి (5 పౌ) 18-4-0 60 నెం. అలక్ష్ కొచ్చిన్ (5 పౌ) 18-4-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 24-4-0. పైత్యేకట్లు యితరఖర్చులు ప్రత్యేకం.

మధనకామేశ్వర లేహ్యం

ఇది మేహములు, నిస్కాంతి, నిస్సత్తువ, అశక్తనపుంసకత్వము ఆదిమూర్తము మొదలగువాటిని అరికింపి, మంచి బలమును వీర్యవంతత్వమును కలిగించుటలో అద్భుతపడుచున్నది. 8 డబ్బీలు దాటును. 20 తులముం డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
యోగ్యోపాదనం, పెరిదేపి (నెల్లూరుజిలా)



సర్వసాధారణ బాధలను నివారించుటలో సార్థకమైనది

తలనొప్పి, కడుపునొప్పి, మలబద్ధత, నిద్రలేమి, పిల్లల అత్యాధిక అతి స్వల్ప కాలములో నివారించుటలో "నియోథారా" సార్థకమైనది.

వాపులకు, కోతలకు, క్రిమి కాటులకు, "నియోథారా"ను పై భాగమున పట్టించి బాగుగా రుద్దవలెను. ఇది మంచి సుగంధపు మాపెట్టును

నియో-థారా

బిర్లా లేబరేటరీల తయారింపులలో నొకటి

సేల్స్ ఆఫీసు: 64, పగూరియా ఘాట్ స్ట్రీట్, కలకత్తా.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు: దాదా అండ్ కంపెనీ, 86, సైనియప్పనాయకవీధి, పి. టి. మదరాసు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశెంబరు)

అమ్మకమియబడిన మూలధనం	రు 5,25,00,000	చెల్లించిన మూలధనం	రు 2,51,26,625
వాసికట్టిన మూలధనం	రు 5,04,39,600	రిజర్వు, తక్కిన ధనము	రు 2,74,30,600

తా 31-12-45 తరగ డిపాజిట్టు మొత్తం రూ. 1,05,23,64,400.

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్డు, బోర్టు, బొంబాయి.

ఇండియాలో అంచలా 320కైగా బ్రాంచీలు, వేతుంచుట కలవు. గౌరవనీయులు డైరెక్టరు: హెచ్.పి. కాప్టెన్, జి.పి. డైరెక్టరు:— సర్ పెరాసు కూపర్, కె.బి.యి.(లైస్), శ్రీ హరిదాస్ మూలజీదాసుగారు, శ్రీ దినేశుగారు, డి. తోరుకోగారు, శ్రీ బాబ్ దాసుగారు, శ్రీ హర్ మోహన్ ఎం. చినోయగారు, శ్రీ రాజాగోదాదాబాయ్ లాంగారు. జనరల్ మేనేజరుగారు, శ్రీ హెచ్. ఎఫ్. కమ్మారిజుగారు, సర్ అర్దేషిర్ దలాల్, కె. జి. ఇ. ఇండియా ఏజెంట్లు:—బార్క్లే బ్యాంకు లి: నేషనల్ బ్యాంకు లిమిటెడ్ లండన్ న్యూయార్కు:—ది న్యూయార్కు ట్రస్టు కం: అధ్యక్షులు. అన్ని విధములగు బ్యాంకు వ్యాపారములు చేయబడును. మరకలుకు వారి కిలిచిరేటులు. పక్షిణ ఇండియా బ్రాంచీలు:- ఆకోలా, అల్లెప్పి, అలీగఢ్, అంబాసముద్రం, అనంతపురం, కోయంబుతూరు, కొచ్చిన్, కడప, కాలికటు, కర్నూలు, చిదంబరం, చైనాబజారు (మద్రాసు), కొచ్చిన్, గుంటూరు, హుబ్లీ, కడప, కాలికటు, కోకనాడ (రాజమండ్రి) కోయంబుతూరు, యేలూరు, ఎర్నాకులం, ఈరోడు, గుంతకల్, గుంటూరు, కోకనాడ, కొట్టాయం, కోయికోడు, మంగళూరు, కర్నూలు, మాంబోకోట్, (మద్రాసు), మదురై, నంద్యాల, పాల్లకొల్లు, పాలక్కాడు, రాజమండ్రి, రాజపాళెయం, (రాంనాడుజిల్లా) సేలం, తిరుచెల్లిపాలెం, తిరుపత్తూరు, తిరువన్నామలై, తిరువారూరు, తిరుచినాపల్లి, త్రిచూరు, తూత్తుకుడి, ఉడుమలపేట, వేలూరు, వనపర్తి, మేలూరు, శాలివాన, నత్తూరు, బళ్లారి, పెద్దూరు, రాయ్చూరు. 1

ఈ బ్యాంకుయొక్క సెక్యురిటీస్ కంపెనీ ఎక్జిక్యూటరు మరియు ట్రస్టీవ్యాపారము చేయును.

కారు పాతదైనా లేక కొత్తదైనా మేలైన టైరు



మానవుడు మర్త్యుడు కాని అతనిచేతలు అమరములు

మన నాయకులు-ఎవరి మహాత్కార్యములు మనలను స్వాతంత్ర్య సౌధప్రాంగణమునకు చేర్చినవో అట్టి భారత స్వాతంత్ర్యోద్యమ మహాపురుషులు మన స్మృతిపథమందు అమరమూర్తులుగా ప్రతిష్ఠింపవలెను.

వారిని నిత్యము మీ కళ్లయెదుట నిలిపిచో, వారు మీస్మృతిపథమందలి స్వాతంత్ర్యజ్యోతిని, నిరంతరముగ ప్రజ్వలింపచేయుదురు.

మా జాతీయ చిత్రశ్రేణియందు (1) జయహింద్, (2) నేతాజీబోసు, (3) మహాత్మాగాంధి, (4) కవిసార్వభౌముడు టాగూరు, (5) పండిట్ జవహర్‌లాల్, (6) సరిహద్దుగాంధి, ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖానుల చిత్రములకు తోడుగా ఇటీవల, సర్దార్ వల్లభాయ్‌పటేల్, జయప్రకాశ్‌నారాయణ్, సర్దార్ జీవ్‌రతిమలవంటి చిత్రములు చేర్చితిమి.

ఈ చిత్రములన్నియు అసలు ఆర్టుకాగితముపై మూడురంగులలో ముద్రింపబడియున్నవి. సైజు 15" × 20" ఖరీదు ఒక్కొక్కటి రూపాయి. 8 ప్రతులనరకు పోస్టేజీ ప్యాకింగు ఖర్చులు 10 ఆణాలు అధికము. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

VANGUARD STUDIOS,
365, Opp. Thakurdwar P. O., BOMBAY 2.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St., G. T., Madras.